కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 284 విశాఖపట్నం, 29 ఆగస్టు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విద్యలో నైపుణ్యాలు అంతర్భాగం కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యలో నైపుణ్యాలను అంతర్భాగం చేసే విధంగా సిలబస్ రూపకల్పన జరగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన వార్షిక బిఓఎస్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ ఆవిష్కరణలను, మార్పులను మన రాష్ట్ర యువతకు చేరువ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కోరకుంటున్నారన్నారు. ఈ దిశగా పనిచేస్తూ అన్ని కోర్సులను ఐటి సబ్జెక్టులను మిళితం చేస్తూ పనిచేయడం, డేటా సైన్స్, ఎంఐ వంటివి నేటి తరానికి అందించాలన్నారు. తద్వారా ఈ రంగాలలో వీరు భవిష్యత్తులో నిష్ణాతులుగా మారడానికి ఆరంభంలోనే శ్రీకారం చుట్టాలన్నారు. ప్రోగ్రసివ్ థింకింగ్ కలిగి ఉండాలని ఇటీవల ముఖ్యమంత్రి ఉపకులపతులకు దిశానిర్దేశం చేసారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఓపెన్ బుక్ సిస్టమ్‌ని ప్రవేశ పెట్టాలని సూచించారన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో సమస్యలకు పరిష్కారాలను అన్వేషించడం సాధ్యపడుతుందన్నారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచన శక్తిని పరీక్షించే విధంగా ఉండాలన్నారు. ఇకపై ప్రతీ సెమిష్టర్ ఆరంభంలో సిలబస్ మార్పులపై చర్చించే విధంగా ఏడాదిలో రెండు పర్యాయాలు సమావేశం కావాలని సూచించారు.

విద్యార్థి భవిష్యత్తును మలచే శక్తి మనం తయారుచేసే సిలబస్‌కి ఉంటుందన్నారు. నేడు మీరు తయారు చేసే సిలబస్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. పేటెంట్‌లు సాధించడం, నూతన ఉత్పత్తులను తయారు చేసే (మిగతా 2లో)

## సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఎంతో ప్రత్యేకం



**ఢిల్లీ:** భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఎంతో ప్రత్యేకమని.. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని రాష్ట్రపతి ద్రౌపదీముర్మ అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి విడుదల చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని సాంస్కృతిక కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని చెప్పారు. (మిగతా 2లో)

## చీటీల పేరుతో 7 కోట్లకు మోసం



### చివరకు వాళ్లతో కలిసి ట్విస్ట్ ఇచ్చాడు

**అనంతపురం, (విశాఖ సమాచారమ్):** చిట్టిలు వేయండి.. ఆసరాగా ఉంటాయ్.. చిట్టీలతో మంచి లాభమే ఉంటుంది.. మంచి వడ్డీ.. ఎక్కువ డబ్బులు వస్తాయ్..! ఒక్కసారి వేస్తే తెలుస్తుందిగా.. మంచిగా డబ్బులు సంపాదించుకోవచ్చు.. భవిష్యత్తుకు బాసటగా ఉంటాయ్.. ట్రై చేయండి అంటూ అందర్నీ నమ్మించాడు. పెద్ద ఎత్తున (మిగతా 2లో)

## పాఠశాలలో మొబైల్ ఫోన్లు వాడారో ఇక అంతే సంగతులు



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ ఫోన్లను నిషేధిస్తూ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి బోధన సమయంలో తరగతి గదుల్లో సెల్‌ఫోన్‌లు వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మొబైల్ ఫోన్లను వ్యక్తిగత పనులకు వాడుతూ విద్యార్థులకు నష్టం కలిగిస్తున్నారంటోంది ప్రభుత్వం. బోధనా ప్రమాణాల పెంపునకు ఇది ఆటంకంగా మారిందని చెబుతోంది. తరగతి గదిలో బోధనా ప్రమాణాలు పెంచడంలో భాగంగానే సెల్ ఫోన్ల వాడకంపై నిషేదం విధించినట్లు రాష్ట్ర సర్కార్ తెలిపింది. మొబైల్ ఫోన్లు ఎందుకు నిషేధిస్తున్నాం. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ నిబంధనలను అనుసరించాలి. నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి చర్యలుంటాయి అనే అంశాలతో కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని జిల్లాల డీఈవోలు, ఆర్జేడీలకు ఈ ఆదేశాలు కఠినంగా అమలయ్యేలా చూడాలని సూచించిందని తరగతి గదుల్లో ఉపాధ్యాయులు వృత్తిపరమైన అవసరాలకు కాకుండా వ్యక్తిగత అవసరాల కోసం మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తూ బోధనా సమయాన్ని వృధా చేస్తున్నారంటోంది ప్రభుత్వం. అంతేకాదు (మిగతా 2లో)

## అధికారులకు చుక్కలు చూపించిన ఏఈ

### సినీ ఫక్కీలో కారు గాల్లోకి లేపి మరీ





**పార్వతీపురం మన్యం జిల్లా:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ శాంతారావు ఏసిబి అధికారులకు చుక్కలు చూపించాడు. ఇటీవల ప్రమోషన్ మీద ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా మక్కువ మండలానికి వచ్చిన పోలాకి శాంతారావు స్ట్రిక్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ బిల్డప్ ఇచ్చాడు. ఈ క్రమంలోనే మక్కువ మండలం మునక్కాయ వలసకు చెందిన ఈశ్వరరావు అనే రైతు తమ పంట పొలానికి విద్యుత్ కనెక్షన్ కావాలని ఏ ఈ శాంతారావును కలిశాడు. అందుకు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు లంచంగా అరవై వేల రూపాయలు కావాలని డిమాండ్ చేశాడు శాంతారావు. అందులో భాగంగా దరఖాస్తు రోజే నాలుగు వేలు ఫోన్ పే చేయమని డిమాండ్ చేశాడు. వెంటనే ఈశ్వరరావు నాలుగు వేలు ఫోన్ పే చేసి అనంతరం ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. (మిగతా 2లో)

## స్పందనకు 190 విజ్ఞప్తులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, (మిగతా 2లో)

## చంద్రునిపై అడుగు మోపినా.. మాకు చీకటి బతుకులు తప్పవా..?!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత్ చంద్రుడు పై అడుగుపెట్టినా.. తమకు మాత్రం చీకటి నుంచి విముక్తి కలగడం లేదని ఆ గిరిజనుల ఆవేదన. అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదు.. ప్రజా ప్రతినిధులకు మొరపెట్టిన వినే వాడే లేడు. దీంతో చిమ్మ చీకటిలో దివిటీలు పట్టుకొని పాదయాత్రతో నిరసన తెలిపారు గిరి పుత్రులు. తమ మొర ఆలకించి సమస్య తీర్చాలంటూ వేడుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపెల్లి, ఎన్ ఆర్ పురం పంచాయతీ పరిధిలో కొండ శిఖర గ్రామాలు 8 గ్రామాల్లో1500 మంది జనాభా నివాసముంటున్నారు. వాళ్లకు సూర్యాస్తమయం అయితే జీవితం అంధకారమే. ఎందుకంటే స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నా.. భారత్ చంద్రునిపై అడుగుపెట్టినా .. ప్రపంచం ఆధునికత వైపు పరుగులు పెడుతున్న.. ఆ గ్రామ ప్రజలకు మాత్రం ఇంకా అంధకారమే. కరెంటు సౌకర్యం లేక చీకటి పడితే చాలు బిక్కు బిక్కుమంటూ ఆ జీవనమే. చిమ్మ చీకట్లో దివిటీలతో నిరసన..

బూరిగ, చిన్నకోనిల, బొంగిజ, రాయిపాడు, బెంజిన్ వలస, గూడెం, దెబ్బలపాడు, కరకవలస గ్రామాల్లో కొండదొర తెగ ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. కరెంటు సౌకర్యం కల్పించాలంటూ.. కనిపించిన వారందరినీ అభ్యర్థించారు కానీ ఫలితం లేదు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తున్న నాయకులు ఆ తర్వాత ముఖం చాటేస్తున్నారు. దీంతో.. ఇక చేసేది లేక నిరసన బాట పట్టారు. రాత్రి బొంగిజ గ్రామంలో గ్రామంలో కాగడాల చేతబట్టి.. చిమ్మ చీకట్లో రాయిపాడు. చిన్న కోనల. బూరుగు వరకు పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపారు. చీకటిలో నడుచుకుని వెళ్తూ తమ బాధను చెబుతున్నారు. ఎన్నాళ్ళీ చీకటి బతుకులు అంటూ ప్రశ్నిస్తున్నారు. మా గ్రామాల్లో ఒకరోజు గడపండి..

వెలుతురులో సుఖాలు అనుభవించే అధికారులు ప్రజాప్రతినిధులు.. ఒకరోజు తమ గ్రామంలోని చీకటిలో గడిపితే తమ బాధలు తెలుస్తాయని అంటున్నారు. డిజిటలైజేషన్ వైపు భారత్ పరుగులు పెడుతున్న.. టీవీ చూసే భాగ్యం కూడా తమకు కలగలేదని వాపోతున్నారు. తమ గ్రామాల్లోని యువతకు పెళ్లి సంబంధం (మిగతా 2లో)

జై హనుమాన్ జై హనుమాన్



కంచిపరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి





శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామి

పరివ్రాజక పరమాచార్య
శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో
అఖండ హనుమాన్ చాలీసా పారాయణం
తేది : 02 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల నుండి
3 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల వరకు
వేదిక : శ్రీ శంకరమఠం, డైమండ్ పార్కు వద్ద, విశాఖపట్నం.

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ఆశీస్సులతో
శ్రీ కందాళ వేంకట సత్యశ్యామ్ శ్రీమతి అరుణ గాయత్రి
దంపతుల సంకల్పిత కోటి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భాగంగా
హనుమాన్ భక్తుల బృందములచే అఖండ హనుమాన్ చాలీసా పారాయణం
శంకరమఠం నందు నిర్వహింపబడును. కావున ఆసక్తిగల హనుమాన్
భక్తశిఖామణులు ఈ అవకాశమును వినియోగించుకొని అఖండ హనుమాన్
చాలీసా పారాయణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నవారు
శంకరమఠం కార్యనిర్వాహక వర్గం
జయ జయ శంకర : హరహర శంకర
పాల్గొనబోవువారు ముందుగా తమ పేర్లను వాట్సాప్ ద్వారా శ్రీమతి అరుణ గాయత్రి గారి
నెంబరు (9160885953) కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.

# కోనపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంచాడి కృష్ణ ఆధ్వర్యంలో కోనపురం పంచాయతీ కోనపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ శ్రీ తెలగంజి సోమేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు. డ్రైనేజీ. సౌకర్యం రోడ్డు సౌకర్యం మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అదేవిధంగా ఈ వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం వలన హెల్త్ వాలంటీర్లను లేకపోవడం గిరిజన విద్యార్థులు సుమారుగా 150 మంది మరణించడం జరిగింది చాలా దుర్మార్గము. రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థుల కోసం హెల్త్ వాలంటీలను తక్షణమే రెవెన్యూవాల్ చేయాలని స్పెషల్ డీఎస్సీ. మరియు బ్యాక్ లాగ్ పోస్టులు గిరిజన నిరుద్యోగుల చేత భర్తీ చేయాలని పెరిగిన నిత్యవసర పప్పు ఉప్పు. మంచి. నూనె అనేక రకాలు సరుకులు ధరలు తగ్గించాలని వైసీపీ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ గోడ పత్రికను గ్రామంలో గోడకు అంటించి వైసిపి పార్టీ గిరిజనులకు చేస్తున్న మోసాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ గిరిజన ఎమ్మెల్యేలకు జెడ్ పి టి సి లకు ఎంపీపీ లకు ఎంపీటీసీలకు మరియు సర్పంచులకు గిరిజన హక్కులు చట్టాలు గిరిజన సమస్యలపై పెద్దవి విప్పాలని కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పి. చిన్న స్వామి పి. గంగాధర్ జంపరంగి వెంకట్ బాబు ఆదివాసి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కిల్లో రామకృష్ణ మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ ఆదివాసి కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జన్ని బాబురావు. గ్రామస్తులు పెద్దలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియురాలిని ఏకంగా ప్రెషర్ కుక్కర్‌తో కొట్టి చంపి.. ఆ తర్వాత..!




ఈ మధ్యకాలంలో మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయ్. చిన్న చిన్న అపార్థలే.. పెద్ద గొడవలుగా మారి.. ఆఖరికి ప్రాణాలు తీసుకునే స్థాయి వరకు వెళ్తున్నాయి. నూరేళ్లు కలిసుండాల్సిన వ్యక్తులు పొంతలేని అనుమానాలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో అలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. ఈ కోవలోనే తాజాగా తన లివ్-ఇన్ పార్టనర్‌ను అతి కిరాతకంగా చంపేశాడు ఓ వ్యక్తి. ఈ ఘటన బెంగళూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అసలు ఇంతకీ హత్య జరిగడానికి గల కారణాలు ఏంటంటే.. కేరళకు చెందిన వైష్ణవ్, పద్మాదేవి ఇద్దరూ కూడా గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని ఓ ప్రైవేట్ సంస్థలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా వైష్ణవ్ పని చేస్తుండటం.. అక్కడే వీరిరువురూ రెండేళ్లుగా ఓ అద్దె ఇంట్లో ఒకటిగా లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. వైష్ణవ్ స్వస్థలం కొల్లాం జిల్లా కాగా.. పద్మాదేవిది తిరువనంతపురంలోని అట్టింగల్. బెంగళూరు వచ్చిన తర్వాత నుంచి.. కొంతకాలం వరకు వీరి మధ్య ఉన్న బంధం సాఫీగానే సాగింది. అయితే ఆ తర్వాతే అనుమానాలు తలెత్తి ఈ ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. పద్మాదేవికి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందనే అనుమానపడ్డాడు వైష్ణవ్. ఈ విషయంపై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి కూడా. శనివారం దేవికి ఒక ఫోన్ కాల్ రావడం.. దానిపై వైష్ణవ్ ఆవేశంగా గొడవపడటం.. ఆ గొడవ కాస్తా తారస్థాయికి చేరుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే వైష్ణవ్ క్షణికావేశంలో పొయ్యిపై ఉన్న ప్రెషర్ కుక్కర్‌తో పద్మాదేవి తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయింది.

కాగా, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ ఘటన నగరంలోని బెగుర్ ప్రాంతంలో ఉన్న న్యూమైకో లేఅవుట్‌లో చోటు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. హత్య చేసిన వెంటనే నిందితుడు వైష్ణవ్ పరార్ అయ్యాడని.. అతడ్ని ఆదివారం తెల్లవారుజామున అరెస్ట్ చేసినట్టు బెంగళూరు డిప్యూటీ కమీషనర్ తెలిపారు.

# స్పందనకు 306 అర్జీలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రాల్లో జరిగే స్పందన కార్యక్రమంలో వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులు స్పష్టంగా వేగంగా పరిష్కరించేలా సంబంధిత ప్రత్యేక అధికారులు తగిన పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు ఎం జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ డి అనిత కూడా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 29-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

**తిథి : శు. త్రయోదశి సా. 12.50**

**నక్షత్రం : శ్రావణం రా. 11.41**

**వర్జ్యం : ఉ. 03.41 ల 05.11**

# గన్నవరం సెట్ అయింది.. మరి గుడివాడ ఏం చేద్దాం..!

## నానికి చెక్ పెట్టేందుకు 'చంద్ర'వ్యూహం

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ తహతహలాడుతుంది. ఎన్నికలకు మరో 8 నెలలు సమయం ఉన్నప్పటికీ.. నిత్యం ఏదో ఒక కార్యక్రమాలతో ప్రజల్లోనే ఉంటున్నారు ఆ పార్టీ అధినేత చంద్రబాబు.. ఆయనతో పాటు లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లోనే ఉన్నారు. ఇక టీడీపీ కేడర్‌ను మొత్తం ఎన్నికలయ్యే వరకూ ప్రజల మధ్యలోనే ఉంచేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు చంద్రబాబు.. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రాజెక్టుల యాత్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ.. తాజాగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్తుంది. ఓవైపు కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరో వైపు నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, స్థానిక నాయకల అభిప్రాయాలు తీసుకోవడం, అభ్యర్థులు, ఇన్‌ఛార్జిల ఎంపికపై చంద్రబాబు దృష్టి పెట్టారు. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీట్లలో కృష్ణా జిల్లాలోని గన్నవరం, గుడివాడ సీట్లు ఎంతో కీలకమైనవి. గన్నవరం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ, గుడివాడలో ఒకప్పుడు టీడీపీ నుంచి గెలిచిన కొడాలి నానిని ఓడించాలనేది చంద్రబాబు టార్గెట్.. అందుకే ఈ రెండు స్థానాల్లో ఎలాగైనా పాగా వేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే వంశీ, కొడాలి నానిని ఓడించడానికి ప్రజాబలం, ధనబలం ఉన్న నాయకులు కావాలి.. ఇటీవల గన్నవరం నియోజకవర్గానికి యార్లగడ్డ వెంకట్రావును ఇంచార్జిగా ప్రకటించిన టీడీపీ.. వచ్చే ఎన్నికల్లో ఆయన్నే బరిలో దించనుంది. మరి గుడివాడలో ఎవరిని పోటీలోకి దించాలనే దానిపై టీడీపీలో చర్చ జరుగుతుంది.

**గుడివాడలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎవరు?**

కృష్ణా జిల్లాలో గన్నవరం సీటు యార్లగడ్డ వెంకట్రావుకు దాదాపు కన్‌ఫార్మ్ అయిపోయింది. మరి గుడివాడలో ఎవరిని దించుతారనే చర్చ జరుగుతుంది. గుడివాడలో ఎమ్మెల్యే కొడాలి నాని వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. మొదట రెండు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 20014, 2019లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. చంద్రబాబు అంటే ఒంటి కాలిమీద లేస్తారు కొడాలి నాని. అందుకే నానిని కూడా ఎలాగైనా ఓడించాలనేది చంద్రబాబు లక్ష్యం.. కానీ అదంత ఆషామాషీ కాదు.. నానికి అన్ని రకాలుగా సమఉజ్జీని తీసుకురావాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం గుడివాడ టీడీపీ ఇంచార్జిగా రావి వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈయనతో పాటు గుడివాడలో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఆశిస్తూ ప్రజల్లోనే ఉంటున్న వెనిగండ్ల రాము కూడా పోటీలో ఉన్నారు. అయితే రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాములో ఎవరో ఒకరికి టిక్కెట్ ఇవ్వడం ద్వారా గెలుపోటములు ఎలా ఉంటాయని చంద్రబాబు లెక్కలు వేస్తున్నారు. నానిని ఢీకొట్టాలంటే సామాజిక సమీకరణాలతో పాటు అంగబలం, ఆర్థికబలం కూడా ఉండాలి. ప్రస్తుతం నియోజకవర్గంలో టీడీపీలో యాక్టివ్ గా ఉన్న వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇస్తే అన్ని సమీకరణాలు కలిసొస్తాయని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, రాము కంటే ఇంకా బలమైన నాయకుడు ఎవరు ఉన్నారు అనే దానిపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇవ్వొచ్చంటున్నారు పార్టీలోని సీనియర్ నేతలు.



**గుడివాడలో టీడీపీ-వైసీపీ బలాలేంటి?**

గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని వరుసగా నాలుగుసార్లు గెలవడం వెనుక సొంత ఇమేజ్ కూడా చాలా వరకూ పనిచేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గుడివాడ టీడీపీకి కంచుకోట. కానీ కొడాలి నాని టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన తర్వాత ఆ కంచుకోట కాస్తా వైసీపీకి ఫేవర్‌గా మారిపోయింది. ఇక్కడ పార్టీకి తిరిగి పాత వైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కొడాలి నానికి మాస్ లీడర్‌గా ఇక్కడి ప్రజల్లో ఆదరణ ఉంది. దానికి తోడు ఫ్యాన్ గాలి కూడా బలంగా వీయడం కొడాలికి కలిసొచ్చే అంశం. అయితే ఇటీవల గుడివాడ అభివృద్ధిపై కొడాలి నానిపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు టీడీపీ నేతలు. దీంతో కొడాలి నానికి కాస్త వ్యతిరేకత ఉందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ నుంచి వెనిగండ్ల రాముకు టిక్కెట్ ఇస్తే కమ్మ, ఎస్సీ సామాజిక వర్గాల నుంచి బలమైన ఓటు బ్యాంకు అనుకూలంగా ఉంటుందని లెక్కలు వేస్తున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉంటున్న వెనిగండ్ల రాము ఎన్నారై కావడంతో అన్ని విధాలుగా కొడాలి నానిని ఢీకొట్టగలడని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే గుడివాడ విషయంలో ఎలాంటి ఏమరుపాటుకు గురికాకుండా పక్కా లెక్కలతో దిగాలనుకుంటున్నారు చంద్రబాబు. అభ్యర్థి విషయంలో కాస్త ఆలస్యమైనా గెలుపు గుర్రానికే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నారు. మరి గుడివాడ టీడీపీ బరిలో ఎవరు ఫైనల్ అవుతారనేది ఎన్నికల సమరం వరకు వేచిచూడాల్సిందే.

# (మొదటి పేజీ తరువాయిలు)

## విద్యలో నైపుణ్యాలు అంతర్భాగం కావాలి

దిశగా మరింత ప్రగతిని సాధించే దిశగా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.

విశాఖ నగరాన్ని ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దడంలో ఏయూ భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి, సమస్యల నుంచి ఉపశమనం కలిగించే విధంగా వెల్‌నెస్ సెంటర్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. ఇన్నోవేషన్‌లో ఏయూ జాతీయ స్థాయిలో 13వ స్థానంలో నిలచిందన్నారు. రానున్న కాలంలో తొలి 10 స్థానాలలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన విద్య విధానంలో సూచించిన విధంగా జిఈఆర్ పెంచుతూ, అందరికీ సమాన అవకాశాలు కల్పన, నాణ్యమైన విద్యను అందించడం, ఉపాధి కల్పన, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను పెంచే విధంగా సిలబస్‌ను తీర్చిదిద్దాలన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఏ.నరసింహా రావు, కె.శ్రీనివాస రావు, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశిభూషణ రావు, వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ, కె.విశ్వేస్వర రావు, ఎస్.కె భట్టి తదితరులు పాల్గొన్నారు.

## సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఎంతో ప్రత్యేకం

ఎన్టీఆర్ కుమార్తె, భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉండరని చెప్పారు. మహిళకు ఆస్తిలో హక్కు కల్పించింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీఆర్ ఒకతరం హీరో మాత్రమే కాదని.. అన్ని తరాలకు ఆదర్శ హీరో అని పురందేశ్వరి కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు.

ఈ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, తెదేపా అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ తనయులు నందమూరి బాలకృష్ణ, మోహనకృష్ణ, రామకృష్ణ, కుమార్తెలు పురందేశ్వరి, భువనేశ్వరితో పాటు ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు. వీరితో పాటు తెదేపా ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, భాజపా ఎంపీ సీఎం రమేశ్, మాజీ ఎంపీలు సుజనా చౌదరి, కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్‌కు సినీ, రాజకీయ రంగాల్లో సన్నిహితంగా మెలిగిన మరికొంతమంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

"ఎన్టీఆర్ స్మారక నాణెం హైదరాబాద్‌లోనే తయారైంది. హైదరాబాద్ మింట్‌లో తొలిసారి వ్యక్తి చిత్రంతో నాణెం ముద్రించాం. ఇది మార్కెట్‌లో చలామణి కోసం కాదు. తొలి విడతలో 12 వేల స్మారక నాణేలు ముద్రించాం. రూ.3,500 నుంచి రూ.4,850 వరకు నాణేల ధర ఉంటుంది. ఆన్‌లైన్, హైదరాబాద్‌లో 3 చోట్ల నాణేలను విక్రయిస్తున్నాం. డిమాండ్‌కి తగినంతగా నాణేల సరఫరా లేదు" అని మేనేజర్ తెలిపారు.

## చీటీల పేరుతో 7 కోట్లకు మోసం

వసూలు చేశాడు.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా చిట్టీల పేరుతో 7 కోట్లకు కుచ్చుటోపి పెట్టాడు.. ఆ డబ్బులు ఎగ్గొట్టేందుకు ట్రాన్స్‌జెండర్‌గా మారినట్లు నాటకాలు ఆడాడు. ఒకటేంటి..? ఎన్ని వెర్రి వేషాలో వేయాలో అన్నీ వేషాలు వేసి కలరింగ్ ఇచ్చాడు కేటుగాడు. కానీ.. అందరూ ఎదురు తిరగడంతో.. చిట్టీలు ఏమోగానీ.. కళ్లు తేలేసే విషయం బయటకు వచ్చింది. గురుడు చిట్టీల పేరుతో అక్షరాల ఏడు కోట్ల రూపాయలు దండుకున్నాడు.. చివరకు చేసేదేం లేక బాధితులు పోలీసులను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ షాకింగ్ ఘటన ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా సాయినగర్‌కు చెందిన రామాజంజనేయులు.. వృత్తి ల్యాబ్ టెక్నీషియన్, ప్రవృత్తి మాత్రం చిట్టీల వ్యాపారం. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేసే రామాంజనేయులు.. అక్కడ పనిచేసే వైద్యులు, నర్సులు, రోగి బంధువులతో చనువుగా మాట్లాడి అధికవడ్డీ ఇస్తానని నమ్మించి చిట్టీల రొంపిలోకి దింపేవాడు. దాదాపు వందలాది మంది నుంచి రూ.7 కోట్లకుపైగా వసూలు చేశాడు. రోజులు గడుస్తున్నా.. వడ్డీ కాదు కదా.. కనీసం అసలు కూడా ఇవ్వకపోవడంతో చిట్టీ కట్టినవారంతా రామాంజనేయులును నిలదీశారు. దాంతో కొద్దిరోజులుగా అతను కనిపించకుండాపోవడంతో బాధితులు స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేశారు.

ఇక.. ఇక్కడే కేటుగాడు రామాంజనేయులు మరో ట్విస్ట్ ఇచ్చాడు. బాధితులకు డబ్బు ఎగ్గొట్టేందుకు హైడ్రామా క్రియేట్ చేశాడు. ట్రాన్స్‌జెండర్‌గా మారినట్లు బాధితులందరికీ ఓ వీడియో రిలీజ్ చేశాడు. అందులో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు, అతని పేరు శ్రావణిగా మారుస్తున్నట్లు వీడియోను సృష్టించాడు. దాంతో బాధితులు తమ డబ్బులు వస్తాయో..రావోనన్న టెన్షన్‌లో ఉన్నారు. దీంతో బాధితులు చిట్టీల నిర్వాహకుడు రామాంజనేయులుపై పోలీసులకు పిర్యాదు చేశారు. ఏంతో కష్టం చేసి డబ్బులు దాచుకున్నామని.. ఎలాగొలా డబ్బులు వసూలు చేసి ఇవ్వాలంటూ మొరపెట్టుకున్నారు. డబ్బులు ఎగ్గొట్టేందుకు రామాంజినేయులు ట్రాన్స్‌జెండర్ గా మారినట్టు వివరించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## పాఠశాలలో మొబైల్ ఫోన్లు వాడారో ఇక అంతే సంగతులు

యునెస్కో 2003 లో ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆదేశాల్లో పేర్కొంది.ఆగస్టు మూడో తేదీన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నిర్వహించిన సమావేశంలో నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నారు. పాఠశాలల్లో టెక్నాలజీ వినియోగం-గుడ్ గవర్నెన్స్‌కు సంబంధించి విద్యావేత్తలు,నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ ఆదేశాలిచ్చినట్లు పేర్కొంది.

**సెల్ ఫోన్ స్కూల్ కు తీసుకెళ్తే ఎక్కడ ఉంచాలి : ఏం చేయాలి ?**

నిపుణుల అభిప్రాయాల ఆధారంగా సెల్ ఫోన్?ల వల్ల విద్యార్థుల అకడమిక్ పెర్మార్మెన్స్‌కు కు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతోనే తరగతి గదుల్లో బ్యాన్ చేస్తున్నట్లు పేర్కొంది సర్కార్. మొబైల్ ఫోన్ వాడకంపై టీచర్లతో పాటు విద్యార్థులకు కూడా కొన్ని కండిషన్స్ పెట్టింది. తరగతి గదుల్లోకి ఉపాధ్యాయులు సెల్ ఫోన్ తీసుకెళ్లకూడదు. బోధనా సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ వాడకూడదని పేర్కొంది. తరగతిలో విద్యార్థుల హాజరు తీసుకున్న తర్వాత మొబైల్ ఫోన్ లను సైలెంట్ మోడ్ లో పెట్టి హెడ్మాస్టర్‌కు అప్పగించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ కరికులమ్‌కు సంబంధించి తీసుకెళ్లాల్సి ఉంటే ముందుగానే హెడ్మాస్టర్ అనుమతి తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

మరోవైపు విద్యార్థులు కూడా మొబైల్ ఫోన్లు తీసుకురాకుండా కొన్ని కండిషన్ లు పెట్టింది. తరగతి గదుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకూడదు.హెడ్మాస్టర్ గదిలో లేదా క్లర్క్ వద్ద డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అత్యవసరం అయితే హెడ్మాస్టర్ అనుమతి తీసుకుని ఉపయోగించాల్సి ఉంటుంది. తరగతి గదుల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసి ఎల్?ఈడీ ప్యానళ్లు, స్మార్ట్ టీవీలను కేవలం బోధన కొరకు మాత్రమే ఉపయోగించాలని పేర్కొంది. ఉపాధ్యాయులు ఉదయం తొమ్మిదిన్నరకు ముందు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాల్సి ఉంటుంది. ఒకవేళ అటెండెన్స్ తీసుకోవడం ఆలస్యం అయితే సంబంధిత హెడ్మాస్టర్ అనుమతితో సెల్ ఫోన్ ఉపయోగించాల్సి ఉంటుంది. మొదటి సారి నిబంధనలు ఉల్లంఘిస్తే మరోసారి ఇలా చేయమని సంబంధిత ఉపాధ్యాయుడు.. హెడ్మాస్టర్‌కు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. రెండోసారి మండల విద్యాశాఖాధికారితో మాట్లాడిన తర్వాత మాత్రమే సెల్ ఫోన్ తీసుకోవాల్సి ఉంటుంది. మూడోసారి గనుక రిపీట్ అయితే ఉపాధ్యాయుడి సెల్ ఫోన్‌ను డీఈవోకు సరెండర్ చేయాల్సి ఉంటుంది. డీఈవోతో చర్చించిన తర్వాత మాత్రమే సర్వీస్ రిజిస్టర్?లో నమోదు చేసి సెల్ ఫోన్ తీసుకోవాల్సి ఉంటుంది.

**సెల్ ఫోన్ వాడకంపై విద్యార్థులు,ఇతరులు ఫిర్యాదు చేస్తే హెడ్‌మాస్టర్లే బాధ్యులు**

పాఠశాల విద్యాశాఖ అధికారులు అకస్మిక తనిఖీల సమయంలో సెల్ ఫోన్ నిషేధం నిబంధనలు ఖచ్చితంగా అమలవుతున్నాయో లేదో చూడాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. బయటి వ్యక్తులు గాని విద్యార్థులు గానీ నిబంధనల విషయంలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్‌ను బాధ్యులు చేసేలా ఆదేశాలిచ్చింది. పాఠశాలల్లో తనిఖీల సమయంలో నిబంధనలు ఉల్లంఘించనట్లు తేలితే హెడ్మాస్టర్లదే బాధ్యత అని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు. కొన్ని రోజుల పాటు ఈ నిబంధనలకు సంబంధించి పూర్తి స్థాయిలో అన్ని పాఠశాలలకు అవగాహన కల్పించిన తర్వాత కఠినంగా అమలుచేయాలని అధికారులకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## అధికారులకు చుక్కలు చూపించిన ఏఈ

తరువాత రెండో వాయిదాగా నలభై వేలు ఇచ్చేందుకు సిద్ధమై ఏసిబి అధికారులకు సమాచారం ఇచ్చాడు రైతు. దీంతో రైతు ఈశ్వరరావు ఏ ఈ శాంతారావ్ ను కలిసి నలభై వేలు నగదు ఇచ్చాడు. అలా ఇచ్చిన నగదు ను కారులో కూర్చొని లెక్కేస్తుండగా ఏసిబి అధికారులు రంగంలోకి దిగారు. ఏసిబి అధికారులను చూసిన ఏ ఈ శాంతారావు వెంటనే కారు డోర్స్ లాక్ చేసుకొని ఇంజిన్ స్టార్ట్ చేసి స్పోర్ట్స్ కారు లెవల్ లో ముందుకు దూకించాడు. ఎదురుగా ఏముంది ఎక్కడికి వెళు న్నాను అనే ఆలోచన కూడా లేకుండా కారు జంప్ చేశాడు. తీరా చూస్తే ఎదురుగా పంట పొలాలు, పెద్ద పెద్ద గట్లు తప్పా రోడ్డు లేదు. అయినా సరే ఏ మాత్రం తగ్గలేదు. పంటపొలాల్లో గట్లు మీద నుండి డ్రైవ్ చేస్తూ దూసుకుపోయాడు. కారు పొలం గట్లు మీద నుండి పాత సినిమాలో ఏ ఎన్ ఆర్ డ్రైవ్ చేసినప్పుడు గాల్లో ఎగిరెగిరి కారు పడిన టైప్ లో ఎగిరెగిరి పడుతుంది. అది చూసిన పోలీసులు ఏందిరా నాయన ఇందేంది.. ఏమి చేస్తున్నాడు? ఎక్కడికి వెళ్తున్నాడు? ముందు వాడిని పట్టుకోండిరా అంటూ పెద్దగా అరుస్తూ తమ సిబ్బందికి ఆదేశించాడు ఏ సి బి, డి ఎస్ పి రామచంద్రరావు. దీంతో వెంటనే ప్రక్కనే ఉన్న ఒక బైక్ తీసుకొని కారును అడ్డుకునే ప్రయత్నం చేశాడు సి ఐ తెంటు శ్రీనువాసరావు. అలా బైక్ ను కారుకు అడ్డం పెట్టే ప్రయత్నం చేశాడు సి ఐ. అయినా శాంతారావు ఏ మాత్రం తగ్గకుండా సిఐ బైక్‌ని బలంగా ఢీకొట్టాడు. మళ్లీ కారు స్పీడ్ పెంచి ముందుకు దూసుకెళ్లాడు. ఆ ప్రమాదంలో ప్రాణాపాయం నుండి సిఐ శ్రీనువాసరావు తృటిలో తప్పించుకున్నప్పటికీ తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో మిగిలిన సిబ్బంది శాంతారావ్ కోసం వెంబడించిన ఫలితం లేదు. రాత్రి సమయం కావడంతో అధికారుల కన్ను గప్పి ఎట్టకేలకు ఏసిబి అధికారులకు దొరక్కుండా తప్పించుకొని పారిపోయాడు. ప్రస్తుతానికి గాయాలైన సిఐ చికిత్స పొందుతున్నాడు. అయితే జరిగిన ఘటనతో అవాక్కయిన ఏసిబి బృందం ప్రత్యేక బృందాలతో శాంతారావు కోసం గాలిస్తున్నారు. స్వచ్ఛందంగా లొంగిపోతే మంచిది లేకపోతే కటిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఏదైనా ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా జాగ్రత్తలు కూడా ఏసిబి అధికారులకు తప్పేలా లేదు.

## స్పందనకు 190 విజ్ఞప్తులు

ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 190 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి ,ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు .

## చంద్రునిపై అడుగు మోపినా.. మాకు చీకటి బతుకులు తప్పవా..?!

తెలుసుకునేందుకు ఎవరు ముందుకు రావడం లేదని.. శుభ కార్యాలైన పండగలైన భోగి మంటలు వేసుకొని ఆ వెలుతురులోనే గడపాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయని అంటున్నారు బూరుగ గ్రామానికి చెందిన గిరిజనుడు పెంటయ్య, చినకోనల గ్రామానికి చెందిన సింహాచలం.

ఇప్పటికైనా తన గోడు విని అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి జీవితాల్లో వెలుగులు నింపాలని వేడుకుంటున్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 29-08-2023

## ఆహ్లాదం

జీవితంలో ఎంతో కొంత ఆహ్లాదం ఉండాలి. అలా అనుకోవడం తప్పా అన్నది ప్రశ్న. ఆ ఆనందమో ఆహ్లాదమో ఎలా అనుభవిస్తున్నామన్నది చర్చనీయాంశం. దీనికి రెండు సమాధానాలు. ఒకటి, అందరూ ఆమోదించిన రీతిలో ఆనందంగా గడపడం. రెండోది, ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు అనుకుని ముందుకెళ్ళడం. అయినా కొంతమంది ఏ విధంగానూ అడుగు కదపలేరు. ఈ విధమైన ఆలోచనా సరళి ఉండటం ఏమీ కొత్తకాదు. ఎందుకంటే ఏది తప్పో అది కళ్ళముందు కనపడుతున్నా, ఇంకోపక్క కోరిక అనేది ఉంటుంది. అది ఎక్కడికీ పోదు. దాన్ని అణచుకున్నా అది కేవలం తాత్కాలికమే. అలా అణచిపెట్టుకుంటే ఆ ఆలోచన బలపడుతుందే తప్ప తరగదు.

మనం మనసును, శరీరాన్ని ఒకటిగా చూస్తాం. నిజానికి ఆ రెండూ వేరు వేరు. ధర్మ విరుద్ధమైన పని అయినా దాన్ని చెయ్యమని ప్రోత్సహించేది శరీరం. ఎందుకంటే అది రుచులను కోరుతుంది. కొత్త అనుభవాలు పొందాలని తహతహలాడుతుంది. నిజానికి ఈ తపనను నిగ్రహించుకోవడం అంత సులభమైన పని కాదు. మరోవిధంగా చెప్పాలంటే ఇష్టానికి- ధర్మానికి మధ్య ఉన్న (నిజమైన) ఘర్షణే అంతర్యుద్ధం. ఈ విధమైన మనస్తత్వం నుంచి సరైన మార్గంలో మహాపురుషుల జీవితాలు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళేవారు కొంతమంది. మన పురాణ, ఇతిహాసాల్లోని పాత్రల జీవితాలనుంచి ప్రేరణ పొందేవారు ఇంకొంతమంది. ఇలాంటివారు తాము చేసిన ధర్మవిరుద్ధమైన పనులను తాము చదివిన, విన్న పురాణ పాత్రలు ఎలా ప్రవర్తించాయో వాటిని ఉదాహరణగా చూపి తమ పనులను సమర్థించుకుంటారు. త్యాగరాజస్వామి కీర్తన ఉండనే ఉంది- 'ఎంత నేర్చినా ఎంత చూసినా ఎంతవారలయిన కాంత దాసులే...'

మనిషిని చెడు మార్గంలో తీసుకువెళ్లే కారణాలు- కాంత, కనకం (బంగారం). అరిషడ్వర్గాలుగా చెప్పే కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలు వీటికి మానసపుత్రులే. ఉన్న సంపద చాలకపోవడం, లేని వస్తువు కావాలనుకోవడం వల్లనే అసలు సమస్య మొదలవుతుంది. ఇక్కడ 'వస్తువు' అంటే అది ఒక వ్యక్తి తాలూకు ఆర్థిక, సామాజిక స్థితి కావచ్చు, లేక స్త్రీ వ్యామోహం కావచ్చు. అందుకని ఎప్పుడు ఒక వ్యక్తిలో అంతర్మథనం మొదలవుతుందో ఆ నిమిషంలో ఆ వ్యక్తి- స్త్రీ కావచ్చు, పురుషుడు కావచ్చు. తాము ఇప్పటివరకు సమాజంలో గౌరవంగా బతికాం, ఈ కాస్త ఆనందం కోసం దిగజారి ప్రవర్తించాలా అని ఆలోచిస్తే, ఆ మనిషిలో మార్పు వచ్చి తీరుతుంది. కొంతమంది లోకనిందకు భయపడి అయినా ధర్మాచరణ కొనసాగిస్తారు.

కోరిక ఉండటం తప్పుకాదు. కానీ ఆ కోరిక తీరితే జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయని ఆలోచించడం ముఖ్యం. కోరిక ధర్మ సమ్మతమైనదేనా కాదా అన్నది రెండో ప్రశ్న. మూడోది- ఏదో ఒకరకంగా ఆ కోరిక తీరితే దానిద్వారా వచ్చే ఆనందం ఏమిటి? అసలు ఆ వ్యక్తి ఇప్పుడు ఉన్న స్థితిలో ఆనందంగా లేడా? ఏదైనా తీరని వాంఛలతో బాధపడుతున్నాడా లేదా ఉన్నదానితో తృప్తిపడలేడా అనేది చర్చనీయాంశం. ఆ విధంగా మనోవిశ్లేషణ చేసుకుని ఆ కోరిక తీరడానికి కొంత ప్రయత్నం చేసినా, తప్పు తెలుసుకుని ఆ క్షణం నుంచి ప్రయత్నాలు విరమించుకుని యథాస్థితికి వచ్చినా- అతడు ఇంద్రియ నిగ్రహం కలవాడనే చెప్పాలి. అలా కాకుండా ఎంత ఖర్చయినా, ఏమి జరిగినా, తనకు అపవాదు వచ్చినా సరే, తన కోరిక తీరడమే ముఖ్యం అనుకున్నవారు ఆ వక్రమార్గంలో ముందుకుసాగి, చివరకు అధోగతి పాలయ్యారని చరిత్ర మనకు చెబుతున్న సత్యం. ఇలా ధర్మం ఏమిటో తెలిసినా అధర్మంవైపే ముందుకెళ్ళి నాశనమైనవారు- దుర్యోధనుడు, రావణాసురుడు.

ఆత్మ న్యూనత భావానికి లోనుకావడం తప్పే, అహంకారం ఉండటమూ తప్పే. తన మీద తనకు ఆత్మవిశ్వాసం తగినంత ఉండటం తప్పుకాదని పెద్దలు చెబుతారు. ఈ ఆత్మవిశ్వాసం, అహంకారానికి దారి తీయనంతవరకు ఆ మనిషికి ఎదురు ఉండదు. ఎప్పుడైతే తనను మించినవాడు లేడనుకుంటాడో, ఆ క్షణంలోనే, అతణ్ని అన్ని విషయాల్లో అధిగమించినవాడు తారసపడతాడు. ఇది సత్యం. ఈ విధంగా జీవితం భగవంతుడిచ్చిన వరం అనుకుని నువ్వు ఉన్నంత వరకు దీన్ని గట్టిగా పట్టుకో, ధర్మబద్ధంగా ప్రవర్తించి గొప్పవాడనిపించుకో. నలుగురితో స్నేహంగా ఉండు. నీవు ఉన్నా లేకపోయినా ఈ కాలచక్రం ఆగదని గుర్తుంచుకోవడం తెలివైనవారి లక్షణం. నువ్వు లేకపోయినా నువ్వు మంచివాడివని ఈ లోకం అనుకునేలా జీవించు. అందులోనే ఉంది ఆ వ్యక్తి జీవిత సాఫల్యం.

# జగనన్న విద్యా దీవెనను సక్రమంగా సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చదువుతోనే పేద ప్రజల జీవితాల రూపురేఖలు మారతాయని, పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం 'జగనన్న విద్యా దీవెన' ను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విశాఖ జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున విద్యార్థినీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.సోమవారం ఉదయం జగనన్న విద్యాదీవెన పథకంలో భాగంగా ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్తూరు జిల్లా నగరిలో బటన్ నొక్కి రూ.680.44 కోట్లను రాష్ట్రవ్యాప్తంగా 8,44,336 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంకు విశాఖ జిల్లా కలెక్టరేట్ లోని విసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పలు శాఖల అధికారులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖ జిల్లా వ్యాప్తంగా 40,673 మంది విద్యార్థిని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ కాబడిన నగదు జగనన్న విద్యా దీవెన రూ. 32.55 కోట్ల మెగాచెక్కును జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత , సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమా దేవి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ పలువురు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సమక్షంలో అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ 2023 ఏప్రిల్ - జూన్ త్రైమాసికంకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా నగరి నుంచి విద్యా దీవెన కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు . జిల్లాలో సుమారు 40,673 మంది విద్యార్థులకు విద్యా దీవెన క్రింద రూ.32,55,15,514 లబ్ధి చేకూరిందన్నారు. విద్యార్థులకు



విద్యాదీవెన కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సచివాలయం లో ఉండే వెల్ఫేర్ అసిస్టెంట్లకు తెలియజేసినట్లు అయితే వారు పరిష్కరిస్తారన్నారు. విశాఖ జిల్లాలో జగనన్న విద్యాదీవెన పథకం క్రింద ఈ ఏడాది ఏప్రెల్ నుంచి జూన్ త్రైమాసికానికి సంబంధించి, 40,673 మంది విద్యార్థులకు సంబంధించి రూ.32.55 కోట్ల నిధులు విడుదల చేశారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా పరిశీలిస్తే, జిల్లాలో 3976 మంది ఎస్.సి విద్యార్థులకు గాను రూ. రూ. 3.55 కోట్లు, 170 మంది ఎస్.టి విద్యార్థులకు గాను రూ.15.13 లక్షలు , 29,768 మంది బి.సి విద్యార్థులకు గాను రూ.23.28 కోట్లు , 4,126 మంది ఇ.బి.సి విద్యార్థులకు గాను రూ.3.33 కోట్లు , 1287 మంది కాపు విద్యార్థులకు గాను రూ.1.12 కోట్లు, 199 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు గాను రూ.19 లక్షలు , 1147 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు గాను రూ. 91 లక్షలు జమచేశారన్నారు.

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ఒక వరమని, పిల్లలను ఉన్నత స్థితిలో చదివించుటకు తల్లిదండ్రులకు ఇది చాలా మంచి అవకాశం అని తెలిపారు . దారిద్య రేఖకు దిగువన ఉన్న పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు విద్య కోసం ఎన్నో వేల కోట్లు ఖర్చు పెడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, జిల్లాలో ఎంతోమంది విద్యార్థులకు ఈ విద్యా దీవెన కార్యక్రమం ద్వారా బెనిఫిట్ కలుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ని అందరూ ఆశీర్వదించాలని కోరారు.

**జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా లబ్ధి పొందిన ఇరువురు విద్యార్థినులు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ...**

1. **సాయి దేవా విజయనగరం:** మాట్లాడుతూ, విశాఖపట్నంలో సాయి గణపతి కాలేజీలో చదువుతున్నానని, తన తండ్రి వడ్రంగి గా పనిచేస్తుంటారని ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే తన కుటుంబానికి ఫీజు రియంబర్స్మెంట్ ఎంతో ఉపయోగమని అన్నారు .భుక్తి గడవడమే దుర్భరంగా ఉన్న తమ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని కష్టపడి చదివి వృద్ధిలోనికి రావడానికి శాయశక్తుల కృషి చేస్తావని అన్నారు.

2. ఎస్ నాగమణి మాట్లాడుతూ తాను సాయి గణపతి కాలేజీలో రెండో ఏడాది చదువుతున్నానని తెలిపారు. తన తండ్రి చనిపోయారని, తన చదువు భారం తన తల్లిపై పడిందని కానీ అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమలాంటి పేద మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఫీజు రీయంబర్స్మెంట్ సదుపాయం ప్రభుత్వం కల్పించడంతో తాను ఎంతో సంతోషంగా చదువుకుంటున్నానని పేర్కొంది. తన మాదిరి మధ్య తరగతి కుటుంబాలలో పెద్ద చదువులు చదివేందుకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు అమ్మఒడి, జగనన్న విద్యాకానుక వంటి ఎన్నో పథకాలతో జగనన్న ప్రభుత్వం చేస్తున్న సాయం మరువలేమని మనసున్న ముఖ్యమంత్రికి తాము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. తన తల్లికి పెన్షన్ సక్రమంగా ప్రతి నెలా అందుతుందని ఆనందం వ్యక్తం చేసారు..

ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత , సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు , బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జ్ పూర్ణిమా దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 లక్షల లిక్విడ్ గంజాయి పెట్టివేత

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల తో పోలీసు అధికారులు, సిబ్బంది ఆగస్టు 27 న మద్యం, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.మాకవరపాలెం మండలం, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎస్సై పి.రామకృష్ణారావు కు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీల లో భాగంగా, అనుమానస్పద సఫారీ తెలుపు రంగు కారు ను తనిఖీ చేయగా ప్లాస్టిక్ బ్యాగులో ఉన్న 20 లీటర్ల గంజాయి ద్రావణం తో ఉన్న ప్లాస్టిక్ డ్రమ్, ఇంకొక ప్లాస్టిక్ బ్యాగులో 20 కేజీల ఎండు గంజాయి, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఒడిశా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా, చిత్రకొండ బ్లాక్, చీకటిపల్లి గ్రామం నుండి బెంగళూరుకు గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతుండగా పట్టుబడ్డారు. 20 కేజీల గంజాయి ద్రావణం మరియు 20 కేజీల ఎండు గంజాయి, తెలుపు రంగు సఫారీ కారు, 15,200/- నగదు, 4 ఆండ్రాయిడ్ మొబైల్స్ ను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్న మాకవరపాలెం పోలీసులు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 100 మందిపై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మంది పై కేసులు నమోదు చేశారు.

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 20 మందిపై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 733 కేసులు నమోదు చేసి, ఈ-చలానా 1,54,920 జరిమానా విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి,౦ మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 5,83,650 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,06,827 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 4 కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకొని, 10 లీటర్ల అక్రమ నాటు సారా, 2 లీటర్ల బీరు, 180ఎం.ఎల్ మద్యం ను స్వాధీనం చేసుకున్నారుజిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఐపిఎస్.ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలకు దిశా యాప్, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

# "డయల్ యువర్ మేయర్" కు 18, "జగనన్న కు చెబుదాం"కు 65 వినతులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "డయల్ యువర్ మేయర్" కు 14, "జగనన్నకు చెబుదాం"కు 65 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం(స్పందన)" కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 18 ఫోన్ కాల్స్ వచ్చాయని వాటిలో విభాగాల వారీగా ఇంజనీరింగ్ కు 7, టౌన్ ప్లానింగ్ కు 4, పబ్లిక్ హెల్త్ కు 3, యుసిడి కు 3, హార్టికల్చర్ కు 1 వచ్చాయి. "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 6, మూడువ జోన్ కు 6, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 14, ఆరువ జోనుకు 8, ఎనిమిదివ జోన్ కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు, మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 1, రెవెన్యూ కు 5, పబ్లిక్ హెల్త్ కు 7, టౌన్ ప్లానింగ్ కు 26, ఇంజనీరింగ్ కు 19, హార్టికల్చర్ కు 1, యుసిడి కు 6 ఫిర్యాదులు వచ్చాయి, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో...., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజనీర్లు వేణుగోపాల రావు, కృష్ణారావు, వినయ్ కుమార్, శ్యాంసన్ రాజు, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలవెల్లువ పనులు వేగవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చేపట్టిన పాలవెల్లువ 2వ ఫేస్ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే పనులు 80% వరకు పూర్తి చేయాలన్నారు. పాడి ఉన్న ప్రాంతాలను, సేకరణకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలను గుర్తించాలన్నారు. పాలవెల్లువ వలన పాడి రైతులకు వచ్చే ఉపయోగాలను తెలియజేయాలన్నారు. పాల సేకరణ కేంద్రాల్లో సమర్థులైన ఏజెంట్లను గుర్తించి నియమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్థక అధికారి డాక్టర్ ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్ కుమారి, ఎంపీడీవోలు, వెటర్నరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏయూలో ప్రత్యేక ప్రసంగం ఏర్పాటు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక ప్రసంగ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి లెఫ్టినెంట్ జనరల్ రాజ సుబ్రమణి ' అమృత్కాల్ విజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ' అనే అంశంపై ప్రసంగిస్తారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఇతర అధికారులు పాల్గొంటారు. ముందుగా లెఫ్టినెంట్ కల్నల్ సుబ్రమణి ఏయూలో పరిపాలనా భవంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కొద్దిసేపు సమావేశమవుతారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు.


## ఒక్కసారిగా ఆగిపోయిన కోడి పిల్లల అరుపులు ఏమైందా అని వెళ్లి బుట్ట కింద చూడగా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో ఓ ఇంట్లో కోడి పిల్లలు పెంచుతున్నారు. అప్పటివరకు కిలకిలలాడే పిల్లల శబ్దాలు ఒక్కసారిగా ఆగిపోయాయి. అరిచి.. శబ్దాలు పెడితే షరా మామూలుగానే అనుకున్నారు వాటిని పెంచుతున్న ఇంటి యజమానులు. అప్పటివరకు అరిచే ఆ కోడి పిల్లల శబ్దాలు ఆగిపోయాయి. మెల్లగా బుట్ట వైపు వెళ్లారు.. అయినా కిమ్మనలేదు. లోపల తొంగి చూసారు. కోడి పిల్లలు కనిపించలేదు. కానీ ఏదో ఉంది. బుట్ట ఎత్తి చూసేసరికి.. వామ్మో గుండెలు ఆగేంత పనయ్యి.. పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఎందుకంటే ఆ బుట్ట కింద ఉన్నది కోడి పిల్లల కాదు.. భారీ కొండచిలువ విశాఖలో జనావాసాల్లోకి వచ్చిన కొండచిలువ కలకలం రేపింది. బుట్ట కింద ఉన్న కోడి పిల్లలను అమాంతంగా మింగేసింది. మరికొన్నింటి కోసం తిష్ట వేసి కూర్చుంది ఆ కొండచిలువ. విషయాన్ని గుర్తించిన స్థానికులు కొండచిలువను చూసి కంగుతిన్నారు.

మల్కాపురం జయేంద్ర కాలనీలో కొండచిలువ హల్ చల్ చెసింది. ఇంటి ఆరు బయట బుట్ట కింద కోడి పిల్లలను ఉంచడంతో.. అందులోకి చొరబడిన కొండచిలువ.. అవురావురమంటూ కోడి పిల్లలను మింగడం మొదలెట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు కోడి పిల్లలను మింగేసింది. ఇంటి యజమాని.. బుట్టలో నుంచి కోడి పిల్లల శబ్దాలు ఒక్కసారిగా ఆగిపోవడంతో అక్కడికి వెళ్లి చూస్తే బుట్టలో అవి కనిపించలేదు. ఏమైపోయాయి అని ఒక్కసారిగా బుట్ట ఎత్తి చూస్తే.. అందులో కొండచిలువ తిష్ట వేసుకుంది. దీంతో గుండెలు బాదుకుంటూ పరుగులు పట్టి ఇరుగుపొరుగు వారికి విషయం చెప్పారు. అంతా వచ్చి చూస్తున్నారు తప్ప ఎవరు అక్కడి వరకు వెళ్లే సాహసం చేయట్లేదు. ఆ కోడి పిల్లలను తిన్న కొండచిలువ కూడా కదలకుండా అక్కడే ఉండిపోయింది. ఎంతకీ కదలకపోవడంతో స్నేక్ కేచర్ కు సమాచారం అందించారు స్థానికులు. రంగంలోకి దిగిన స్నేక్ కేచర్.. చాకచక్యంగా కొండ చిలువను బంధించి శివారులో వదిలేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా అడవి జంతువులు, పాములు ఏవైనా కనిపిస్తే.. వాటిని చంపకుండా తమకు సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ సిబ్బంది సూచిస్తున్నారు. శివారు ప్రాంతాల్లో, ఏజెన్సీ ఏరియాల్లో ఉండేవారు వన్యప్రాణుల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# కాలేయానికి కాస్త కాలం కేటాయించండి!



లివర్ శరీరంలో ఎంతో అవసరమైన అవయవం, ఎందుకంటే ఎప్పుడైతే ఆహారాన్ని తీసుకుంటే శరీరానికి పోషకాలు ఎలా అయితే అందుతాయో, అనవసరమైన లేక వ్యర్థ పదార్థాలు కూడా ఉంటాయి. అటువంటి వ్యర్థ పదార్థాలను బయటకు పంపించడానికి లివర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో ఉండేటటువంటి కెమికల్స్ స్థాయిలను రెగ్యులేట్ చేస్తుంది. అంతేకాకుండా బైల్ జ్యూస్‌ను తయారు చేస్తుంది. ఈ బైల్ జ్యూస్ వల్లనే శరీరంలో ఉండేటటువంటి వ్యర్థ పదార్థాలు తొలగిపోతాయి.

యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి అంటే ఆకుకూరలు, కూరగాయలు, చేదు లేక పులుపుకు సంబంధించిన కూరగాయలు మొదలైనవి తీసుకోవాలి. గ్రీన్ టీ, ఆపిల్ సిడర్ వెనిగర్‌ను ప్రతి రోజు తప్పకుండా తీసుకోవాలి. ఆహారంలో మార్పులు చేయడంతో పాటుగా క్రమం తప్పకుండా తేలిక పాటి వ్యాయామాలు చేయండి. బరువు పెరగకుండా చూసుకోండి. మరి లివర్ ఆరోగ్యం ఎందువల్ల దెబ్బ తింటుందో తెలుసుకోవాలి అంటే ఎటువంటి ఆలస్యం చేయకుండా దీనిని పూర్తిగా చదివేయండి.

**ఆల్కహాల్ తీసుకోవడం :** శరీరంలోని లివర్ వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మాత్రమే కాకుండా ఫిల్టరేషన్, జీర్ణ ప్రక్రియ, మెటబాలిజం, డీటాక్సిఫికేషన్ మరియు విటమిన్లు మినరల్స్‌ను నిల్వ చేయడానికి సహాయపడుతుంది. ఈ విధంగా ఇటువంటి ప్రక్రియలు లివర్ సరైన విధంగా చేయాలి అంటే లివర్ ఆరోగ్యం ఎంతో మెరుగ్గా ఉండాలి. ఊబకాయం, అధిక బరువు వల్ల లివర్‌లో కొవ్వు పదార్థాలు ఎక్కువగా తయారవుతాయి. కాబట్టి ఎప్పుడూ కూడా సరైన డైట్‌ను పాటించండి.

ఆల్కహాల్ వల్ల ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ముఖ్యంగా ఆల్కహాల్ ఎక్కువ మోతాదులో తీసుకుంటే లివర్ ఆరోగ్యం ఎంతో త్వరగా దెబ్బ తింటుంది. కేవలం ఆల్కహాల్ వల్ల లివర్‌కు వచ్చే సమస్యల్లో సహజంగా వచ్చేది ఏఆర్ఎల్డి. ఈ సమస్య రావడానికి గల కారణం ఎక్కువ మోతాదులో ఎన్నో సంవత్సరాల నుండి ఆల్కహాల్ తీసుకోవడమే. ఈ విధంగా లివర్ డ్యామేజ్ అయితే cirrhosis అనే తీవ్రమైన వ్యాధిని ఎదుర్కోవాల్సి ఉంటుంది అని గమనించాలి.

**లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడం :** జీవన విధానం సరిగ్గా లేక పోవడం వల్ల మరియు ఆల్కహాల్ అధిక మోతాదులో తీసుకోవడం వల్ల లివర్ సమస్యలు తరచుగా వస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఇది లివర్ ప్రక్రియను పాడు చేస్తుంది. వైరల్ ఎటాక్స్ వల్ల ఇన్ఫెక్షన్స్ రావడం కూడా లివర్ సమస్యలకు ఒక కారణం అని కూడా చెప్పవచ్చు. ఎప్పుడైతే చాలా సంవత్సరాల నుండి ఆల్కహాల్ అధిక మోతాదులో తీసుకుంటున్నారో దాని వల్ల ఇన్ఫ్లమేషన్ మరియు cirrhosis సమస్యతో భాద పడాల్సి వస్తుంది.

ఎప్పుడైతే లివర్‌కు ఇన్ఫెక్షన్, సమస్య వచ్చిందో లివర్ చేసేటటు వంటి ప్రథమ ప్రక్రియలు కూడా జరగవు. అంటే వ్యర్థ పదార్థాలను రక్తం నుండి తొలగించడం, రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలను సరిగ్గా ఉంచడం, బైల్ జ్యూస్‌ను ఉత్పత్తి చేయడం, బ్లడ్ ప్లాస్‌కు కావాల్సిన ప్రోటీన్స్‌ను ఉత్పత్తి చేయడం వంటి మొదలైన ప్రక్రియలు సరైన విధంగా కొనసాగవు.

**ఏఆర్ఎల్డి సమస్య లక్షణాలు :**

శరీరంలో ఉండేటటువంటి అవయవాలలో గుండె, బ్రెయిన్, లివర్ వంటివి ఎంతో కీలకమైనవి. ఎప్పుడైనా వీటికి సంబంధించిన సమస్యలు వస్తే వెంటనే వాటిని పరిష్కరించుకోవాలి. తరచుగా చెక్ చేసుకోవాలి, డాక్టర్‌ను సంప్రదించాలి. అదే విధంగా ఈ సమస్య యొక్క లక్షణాలు వల్ల మన రోజు వారీ పనులను చేసుకోవడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. ఒక సారి ఇటువంటి సమస్యలు తలెత్తితే అవి ఎక్కువ అవుతాయి.

కాబట్టి జాగ్రత్త పడండి. కానీ ఈ లక్షణాలు తీవ్రంగా లేకపోతే వీటిని గుర్తించడం కష్టమే. ఏ ఆర్ ఎల్ డి సమస్య వల్ల లివర్ ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా మానసికంగా కూడా కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది అవే కన్ఫ్యూజన్, ఏకాగ్రత లేక పోవడం మూడ్ స్వింగ్స్ మరియు రోజు వారి పనులను చేసుకోవడానికి కూడా ఇబ్బంది కలగడం వంటివి తలెత్తుతాయి. కాబట్టి జీవన విధానాన్ని మార్చుకోండి. దానితో పాటుగా డాక్టర్‌ను సంప్రదించండి.

**లక్షణాలు :** లివర్ వ్యాధి కి సంబంధించిన ఇతర లక్షణాలు ఏమిటో కూడా చూద్దాం :

అలసిపోవడం : పని చేసినా లేక చేయక పోయినా కొంత సమయానికి నీరసంగా మరియు అలసటగా ఉండడం.

బరువు తగ్గిపోవడం : ఎలాంటి కారణం లేకుండా బరువు తగ్గడం. నిజానికి ఎందుకు బరువు తగ్గామో తెలియదు. లివర్‌కు సంబంధించిన వ్యాధి వచ్చినప్పుడు చాలా శాతం మంది బరువు తగ్గుతారు.

పాదాలు పొంగిపోవడం : కాళ్ల కింద భాగం లో, పాదాలలో వాపు కలగడం కూడా ఒక లక్షణమే.

పొత్తి కడుపు లో వాపు : పాదాలు పొంగిపోవడంతో పాటుగా పొత్తి కడుపు భాగంలో కూడా వాపు కలుగుతుంది.

ఆకలి తగ్గి పోవడం : ఎప్పుడైతే లివర్‌కు సంబంధించిన సమస్య వచ్చిందో అప్పుడు ఆకలి తగ్గి పోతుంది. ఎలాంటి ఆహారాన్ని తినాలి అని అనిపించదు.

దాహం : దాహం పెరుగుతుంది, ఎన్ని మంచి నీరు తాగిన సరే దాహం తీరినట్టు ఉండదు. గొంతు ఆరిపోయినట్టు అనిపిస్తుంది.

వాంతులు : వాంతులు అవడంతో పాటు వాంతులు అయ్యేటప్పుడు రక్తం కూడా వస్తుంది. కొంత మందిలో దీంతో పాటుగా మలవిసర్జన సమయంలో కూడా రక్తం వస్తుంది.

కళ్ళు పసుపు రంగులోకి మారడం : లివర్ కు సంబంధించిన వ్యాధుల వల్ల కళ్ళు రంగు పసుపు రంగులోకి మారుతుంది. అంతే కాకుండా చర్మం కూడా పాడిబారుతుంది. దాంతో పాటుగా చర్మ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

నిద్రమత్తు : రోజంతా ఎంతో నీరసంగా నిద్ర వస్తున్నట్టు ఉంటుంది. ఉత్సాహంగా అసలు పని చేయలేరు అలా ఉండడానికి కేవలం నిద్ర మత్తు కారణం.

ఏ ఆర్ ఎల్ డి కు సంబంధించిన క్రిటికల్ కాంప్లికేషన్స్ : ఏ ఆర్ ఎల్ ఈ సమస్య వస్తే ఎన్నో రకాల తీవ్రమైన కాంప్లికేషన్స్ ఉంటాయి. అవి ఏమిటి అంటే పోర్టల్ హైపర్ టెన్షన్, వైరైసిస్, అసిటిస్ మరియు హెపాటిక్ ఎన్సెఫలోపతి.

లివర్ పాడైతే వచ్చే ప్రమాదాలు : లివర్ ప్రక్రియ దెబ్బ తినడం వల్ల లివర్ ఆరోగ్యం చెడిపోతుంది దానితో పాటుగా ఎన్నో రకాల సమస్యలు తలెత్తుతాయి. అవి ఏమిటి అంటే ఆటో ఇమ్యూన్ డిసీజ్, లివర్‌లో కొవ్వు చేరిపోవడం మరియు టైప్ 2 డయాబెటిస్ వంటి మొదలైన సమస్యలు తలెత్తుతాయి.

కాబట్టి తరచుగా చెకప్ చేయించుకుంటూ ఉండాలి. మీకు ఎలాంటి లక్షణాలు కనబడినా తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించి సరైన మెడికేషన్ ను తీసుకోండి. 45 ఏళ్లు పైబడిన తర్వాత మరింత జాగ్రత్తపడాలి. సంవత్సరానికి రెండు సార్లు కచ్చితంగా మెడికల్ చెకప్ చేయించుకుంటే మంచిది అని గమనించాలి. మీకు ఎలాంటి లక్షణమైనా కనిపిస్తే అది తీవ్రమైనది కాదు అని మీరు భావించవద్దు. చాలా మంది వారి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం వల్లనే వ్యాధి తీవ్రతను పెంచుకుంటున్నారు అని గుర్తుంచుకోండి.

# ఉప్పు ఎక్కువగా తింటే త్వరగా చనిపోతారంట!



తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే, ఆహారంలో అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేసిన పరిశోధకులు దాని ఫలితాలను వెల్లడించారు.

ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు ఉంటేనే దానికి రుచి పెరుగుతుంది. వంటలో మసాలాలు, కారం ఎంత వేసినా ఉప్పు వేస్తేనేగాని టేస్ట్ రాదు. ఉప్పు మన ఆహారాన్నే కాదు ఆరోగాన్నీ ప్రభావితం చేస్తుంది. ఉప్పులో ఉండే సోడియం, పొటాషియం దీనికి కారణం. తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే, ఆహారంలో అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలకు సంబంధించిన వివరాలను అధ్యయనం చేసిన పరిశోధకులు దాని ఫలితాలను వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను యురోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురించారు.

యుఎస్ఎ లోని న్యూ ఓర్లీన్స్‌లోని టులేన్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, ప్రొఫెసర్‌లు క్వి ఈ అధ్యయనం నిర్వహించారు. అకాల మరణాలు, వంటలో అధిక ఉప్పు మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించడానికి ఈ అధ్యయనం నిర్వహించినట్లు ప్రొఫెసర్ లు క్వి అన్నారు.

యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో జూలై 11న ఈ పరిశోధన గురించి ప్రచురించారు. ఈ అధ్యయనం 2006 నుంచి 2010 మధ్య నిర్వహించారు. యూకె బయోబ్యాంక్ ప్రాజెక్ట్‌లో 501,379 మంది పాల్గొన్నారు. అధ్యయనంలో పాల్గొనేవారిని ప్రశ్నపత్రాల ద్వారా వారు తమ భోజనంలో ఉప్పు వేస్తున్నారా లేదా అని అడిగారు. వారి ఆహారంలో ఎంత ఉప్పు వేసుకుంటున్నారు. ఎంత తరచుగా అదనపు ఉప్పు వేసుకుంటున్నారు అనే ప్రశ్నలు అడిగారు. తగిన మోతాదులో ఉప్పు తీసుకునే వారితో పోల్చితే ఆహారంలో పదే పదే అదనంగా ఉప్పు వేసుకుని తినేవారు అకాల మరణం చెందే ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు.

ఆహారంలో అదనపు ఉప్పు తినడం వల్ల కలిగే నష్టాలు స్త్రీలు, పురుషులలో భిన్నంగా ఉంటాయని పరిశోధకులు వెల్లడించారు. 50 ఏళ్లు పైబడిన పురుషులు ఆహారంలో అదనపు ఉప్పు వేసుకుంటే దాదాపు 2.28 ఏళ్లలో ప్రాణాలు కోల్పోయారని అధ్యయనం కనుగొంది. 50 ఏళ్లు పైబడిన మహిళలు అదనపు ఉప్పు వేసుకుంటే దాదాపు 1.5 సంవత్సరాల్లో ప్రాణాలు కోల్పోతారు.

ఎంత ఉప్పు తినాలి?

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం, అధిక సోడియం వినియోగం ( రోజుకు 2 గ్రాముల కంటే ఎక్కువ, 5 గ్రా ఉప్పు/రోజుకు సమానం), తగినంత పొటాషియం తీసుకోకపోవడం (రోజుకు 3.5 గ్రా/ కంటే తక్కువ) వల్ల హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. గ్లోబల్ హెల్త్ ఏజెన్సీ, రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పును తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది.

ఉప్పు ఎక్కువ తింటున్నారని ఎలా తెలుస్తుంది?

గ్యాస్ సమస్యలు, వాపు, అధిక రక్తపోటు, దాహం ఎక్కువగా వేయడం, మూత్రవిసర్జన, నిద్రలేమి, నీరసం, జీర్ణకోశ సమస్యలు మొదలైన లక్షణాలు కనిపిస్తాయి.

ఈ జాగ్రత్తలు తీసుకోండి: కూరలు వండే సమయంలో చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

సాస్‌లు, నిల్వ పచ్చళ్లు మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. ఇవి తీసుకోవడం తగ్గించాలి. పెరుగు, సలాడ్స్, పండ్లు వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది.

# గీజర్ వాడుతున్నారా?




కొందరికీ వేడినీరు, గోరువెచ్చని నీటితో స్నానం చేయడమంటే చాలా ఇష్టం. ఇందుకోసం బాత్‌రూమ్స్‌లో గీజర్స్ వాడుతుంటారు. అయితే, దీనిని వాడినప్పుడు ఎలా జాగ్రత్తగా వాడాలో కొన్ని టిప్స్ తెలుసుకోండి.

వర్షాకాలం, చలికాలం ఈ రోజుల్లో చన్నీటితో స్నానం చేయడమంటే సాహసమనే చెప్పాలి. అయితే, ఇందుకోసం చాలామంది గోరువెచ్చని నీరు, వేడినీటిని వాడుతుంటారు. ఇందుకోసం కన్వీనెంట్‌గా ఉండేందుకు గీజర్స్ వాడుతుంటారు. అయితే, వీటిని సరిగ్గా వాడకపోతే అవి పేలడం జరుగుతుంటాయి. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో పవర్ ఒకేసారి ఎక్కువగా వస్తుంటుంది. ఇలాంటి టైమ్‌లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

గీజర్స్ బెనిఫిట్స్ : ఇంతకుముందు కాలంలో అయితే ఎక్కువగా కట్టెలపొయ్యి, బొగ్గు పొయ్యిల మంటపై ఎక్కువగా వేడినీటిని కాచేవారు. రాన్రాను అది గ్యాస్ పైకి వచ్చి చేరింది. అయితే, గ్యాస్ మీద పెట్టడం, మళ్ళీ దీనిని తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే ఇబ్బంది లేకుండా బాత్‌రూమ్‌లోనే గీజర్స్‌ని పెట్టించుకుంటున్నారు. దీనిని వాడడం చాలా ఈజీ. స్విచ్ ఆన్ చేయగానే నిమిషాల్లోనే వేడి నీరు వస్తుంది. అందుకే, దీనిని వాడేందుకు చాలా మంది ఇష్టపడతారు. అయితే, ఇవి ఎంత సౌకర్యంగా ఉంటాయో, జాగ్రత్తగా ఉండకపోతే అంతే నష్టం కూడా. జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ఇవి పేలిపోయే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. అసలు ఎందుకు పేలుతాయంటే..

ఎక్కువసేపు వాడితే: గీజర్లని ఎక్కువసేపు ఆన్ చేసి ఉంచితే వేడెక్కుతుంది. దీంతో పేలే చాన్స్ ఉంటుంది. మనలో చాలా మంది గీజర్స్ వేసి మర్చిపోతుంటారు. ఇది గీజర్ వేడెక్కడం, దాని బాయిలర్ ఒత్తిడిని కలిగిస్తుంది. లీకేజ్ అయ్యేలా చేస్తుంది. ఒత్తిడి పెరగడం వల్ల గీజర్ పేలుతుంది. బాయిలర్ లీక్ అయితే పేలినట్లయితే, కరెంట్ షాక్‌తో కూడా పేలుతుంది.

ఉప్పు నీరు: ఉప్పు నీటిని సరఫరా చేసే గీజర్స్‌ని ప్రతి రెండేళ్ళకోసారి రీసైజ్ చేయాలి. లేకుంటే షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉంది. చాలా గీజర్స్‌లో ఆటోమేటిక్ హీట్ సెన్సార్స్ అమర్చబడి ఉంటాయి. ఆటోమేటిక్ సెన్సార్స్ పనిచేయడం ఆగిపోతే కూడా గీజర్ పేలిపోతుంది.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే : మీరు స్నానం చేసేటప్పుడు గీజర్ ఆఫ్ చేసి అప్పుడు స్నానం చేయాలి. పిల్లల్ని దూరంగా ఉంచండి. ముందుగా గీజర్‌ని ఆన్‌చేయడం ద్వారా నీటిని వేడి చేసి, స్నానం చేయడానికి ముందు బకెట్, కంటెయినర్స్‌లో తీసుకోండి. గీజర్‌ని ఎక్కడ పెట్టినా గోడకు, గీజర్‌కి మధ్య కాస్తైనా ఖాళీ ఉండాలి. మీరు వాటర్ హీటర్ వాడితే దాని రేటింగ్ కచ్చితంగా చూడాలి. మంచి బ్రాండ్స్ మాత్రమే సెలక్ట్ చేసుకోండి. వాటర్ హీటర్ ఎక్కువ రోజులు సరిగ్గా ఉండేందుకు ISI మార్క్ ఉండేలా చూడండి. ఆటోమేటిక్ స్విచ్ ఆఫ్ సిస్టమ్‌తో గీజర్‌ని కొనుక్కోండి. దీనిని కొనుక్కునేటప్పుడు వాటర్ మీటర్ షాప్ ప్రూఫ్ ఉందో లేదో చూడండి. ఎక్కువ ప్రెజర్‌ని కంట్రోల్ చేసేందుకు , ట్యాంక్ పేలుళ్ళ వంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రెజర్ కంట్రోల్ ఫీచర్ కూడా ఉండాలి. గీజర్‌ని ఎప్పటికప్పుడు సర్వీస్ చేయాలి. సర్వీస్ ఇంజనీర్ ద్వారా మాత్రమే గీజర్‌ని ఇన్‌స్టాల్ చేసుకోండి. బాత్‌రూమ్ కోసం ఎప్పుడు పెద్ద గీజర్ అంటే 10 నుంచి 35 లీటర్ల గీజర్ ఉండేలా చూసుకోండి.

టెంపరేచర్: మీ గీజర్ టెంపరేచర్ ఎప్పుడు కూడా 60 డిగ్రీలు, అంతకంటే ఎక్కువగా ఉండేలా చూడండి. నీటిని వేడి చేసేందుకు తక్కువ సమయం పడుతుంది. ఈ టెంపరేచర్‌లో వేడి చేయడం సరికాదు. కాబట్టి, థర్మోస్టాట్ సెట్టింగ్ సరైన స్థాయిలో ఉందని చూసుకోండి. ఇది వేడెక్కడాన్ని తగ్గిస్తుంది. కరెంట్ యూసేజ్ కూడా తగ్గుతుంది.

# ఇంట్లోనే మౌత్‌వాష్ తయారు చేసుకోండిలా!

దంతాలు, చిగుళ్లు దృఢంగా ఉంచుకోవడానికి, నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండాలంటే నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఈ రోజుల్లో నోటి దుర్వాసన నుంచి బయటపడటానికి చాలామంది మౌత్ వాష్‌ని వాడుతున్నారు. ఉదయాన్నే లేచి బ్రష్ చేసుకున్న తర్వాత మౌత్‌వాష్‌తో నోరు పుక్కిలించడం మనలో చాలామంది చేసేదే. దంతాలు-చిగుళ్ల ఆరోగ్యానికి, నోటి దుర్వాసనను దూరం చేయడానికి ఈ ప్రక్రియ తోడ్పడుతుంది. అయితే, మార్కెట్లో లభించే మౌత్‌వాష్‌లోని కెమికల్స్ మన నోట్లోని చెడు బ్యాక్టీరియాతో పాటుగా మంచి బ్యాక్టీరియాను కూడా చంపుతుందని కొన్ని పరిశోధనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు ఇది నోటి ఆరోగ్యకరమైన సూక్ష్మజీవిని నిర్వహించే సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో మౌత్ వాష్‌లు ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం:



వంట సోడాతో: అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర టీస్పూన్ బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీళ్లను మౌత్ వాష్‌గా వాడొచ్చు. ఈ నీళ్లతో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. నోటి దుర్వాసన తగ్గించడానికి, నోటిలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేయడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది. దీని ఆల్కలీన్ స్వభావం లాలాజల pH (5)ని పెంచుతుంది. సోడా, కెఫిన్ డ్రింక్స్ తాగినప్పుడు నోటి బ్యాక్టీరియా ద్వారా ఉత్పత్తి అయ్యే యాసిడ్స్‌ను ఎదురుకోవడానికి బేకింగ్ సోడా సహాయపడుతుంది.

కొబ్బరి నూనెతో: కొబ్బరి నూనె న్యూచురల్ మౌత్ వాష్‌లా సహాయపడుతుంది. మీరు నోరు శుభ్రం చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ పచ్చి కొబ్బరి నూనె తీసుకుని 10 నిమిషాల పాటు పుక్కిలించండి. నూనెను ఉమ్మివేసి, సాధారణ నీళ్లతో మళ్లీ శుభ్రం చేసుకోండి. రోజూ బ్రష్ చేసేముందు ఇలా చేస్తే నోరు ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నూనె శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఇది నోటిలో ఏర్పడటాన్ని తగ్గిస్తుంది, అలాగే చిగుళ్ల వాపు రాకుండా రక్షిస్తుంది. నోటిలో చెడు బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

ఉప్పుతో: అర గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అర స్పూన్ ఉప్పు వేసి మిక్స్ చేయండి. ఈ నీళ్లను నోటిలో వేసుకుని పుక్కిలించండి. మీరు భోజనం తర్వాత ఇలా చేస్తే నోరు ఆరోగ్యంగా ఉంటుంది. సాల్ట్ వాటర్, మీ నోటిలో చెడు బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుంది. ఇది దంత ఫలకం ఎక్కువగా రాకుండా అడ్డుకుంటుంది.

కలబంద జ్యూస్: అరకప్పు కలబంద జ్యూస్‌లో 1/2 కప్పు డిస్టిల్డ్ వాటర్, 1/2 బేకింగ్ సోడా వేసి కలపండి. మీరు బ్రష్ చేసిన తర్వాత ఈ నీటిని మౌత్ వాష్‌లా వాడండి. మీరు ఈ నీటితో రోజుకు 3 నుంచి 4 సార్లు మౌత్ వాష్ చేసుకోవచ్చు. కలబంద నోటిని శుభ్రం చేస్తుంది. చిగుళ్లు, పళ్లను దృఢంగా ఉంచుతుంది. కలబంద చిగుళ్ల రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. ఫలకం తక్కువ ఏర్పడేలా చూసుకుంటుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్‌తో : ఒక కప్పు డిస్టిల్డ్ వాటర్‌లో 2,3 చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేయండి. మీరు ఈ వాటర్‌ను మౌత్ వాష్‌లా వాడొచ్చు. ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.

# పుదీనా కషాయంలో ఉప్పు కలిపి పుక్కిలిస్తే?



వంటకాల్లో సువాసన కోసం పుదీనాను వాడుతుంటారు. ఐతే ఈ పుదీనాలో పలు ఔషధ గుణాలున్నాయి. అవేమిటో తెలుసు కుందాము. కడుపులో వికారంగా అనిపించి నప్పుడు పుదీనా వాసనను చూస్తే, వికారం మటుమాయం అవుతుంది. గర్భిణిలలో తలెత్తే పలు అనారోగ్య సమస్యలకు పుదీనా పచ్చడి ఔషధంగా పనిచేస్తుంది. తలనొప్పితో బాధపడే వారు పుదీనా ఆకులను ముద్దగా చేసి నుదుటి పై ఉంచితే ఉపశమనం లభిస్తుంది.

అపస్మారక స్థితిలోకి వెళ్లినవారికి రెండు చుక్కల పుదీనా రసం ముక్కులో వేస్తే కోలుకుంటారు. పిల్లలు కడుపునొప్పి, కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటే గోరువెచ్చని నీటిలో ఐదారు చుక్కల పుదీనా రసం కాచి తాగిస్తే ఉపశమనం కలుగుతుంది. చిన్న పిల్లలకు జలుబు చేస్తే పుదీనా నుండి తయారయ్యే మెంథాల్ ముద్ద, కర్పూరం, కొబ్బరి నూనెలతో మిశ్రమం చేసి ఛాతికీ వీపునకు రాస్తే జలుబు తగ్గుతుంది.

నోటి దుర్వాసనతో ఇబ్బందిపడేవారు పుదీనా రసాన్ని నీటిలో కలిపి పుక్కిలించడం ద్వారా దుర్వాసనను పోగొట్టవచ్చు. గొంతు నొప్పితో బాధపడేవారు పుదీనా కషాయంలో ఉప్పు కలిపి పుక్కిలిస్తే సమస్య తొలగుతుంది.

# నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలపై సిపిఎం సమరభేరి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 28వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమరభేరి పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా విద్యుత్ అమరవీరుల దినోత్సవంతో ప్రారంభమై సెప్టెంబర్ 4 వరకు కొనసాగుతుందన్నారు. ఈ క్యాపెయిన్ ను పరవాడ సినిమా హాలు జంక్షన్‌లో విద్యుత్ అమరవీరుడు విష్ణువర్ధన్ రామకృష్ణ చిత్రపటానికి సిపిఎం నాయకులు కె.నాయుడు పూలమాలవేసి నివాళులర్పించి ప్రారంభించారు. అనంతరం సి ఐ టి యు నాయకులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ భారాలకు వ్యతిరేకంగా 28వ నుండి సెప్టెంబరు నాలుగో తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 29 నుండి 31 తేదీల్లో ప్రచారం, సంతకాల సేకరణ, ఒకటో తేదీన సచివాలయాల వద్ద ధర్నాలు, వినతిపత్రాలు సమర్పిస్తామని, నాలుగో తేదీన అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన పెరిగిన నిత్యావసరాల ధరలు, విద్యుత్ భారాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందన్నారు. ఇచ్చిన హామీని గాలికి వదిలేసి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇప్పుడు నెలవారీ పెంపుదలకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. వ్యవసాయ మోటార్లకు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు సిద్ధమయ్యారు. ట్రూఅప్, ఫ్యూయల్ సర్‌ఛార్జి పేరుతో ఎప్పుడో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు భారాలు పెంచడం సామాన్యులకు పెనుభారంగా మారింది. పేదలు, మధ్యతరగతి ప్రజానీకం ధరల పెరుగుదలతో కుటుంబాలను పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మోడీ ప్రభుత్వం పుణ్యామని రూ.450/- లున్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1200 రూపాయలకు పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు అంతులేకుండా పెరుగుతూనే వున్నాయి. కూరగాయలు, పప్పులు వగైరా నిత్యావసర వస్తువుల ధరలు 40శాతం వరకు పెరిగాయి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి. మోడీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలింది అని అన్నారు. కేంద్రం ప్రభుత్వం భర్తీ చేయాల్సిన లక్షలాది ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఏడాది విడుదల చేస్తామన్న జాబ్ కేలండర్ విడుదల చేయడంలేదు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పన జీవోను ఎక్కడా అమలు చేయడం లేదు. డిగ్రీ, పిజిలు చదివిన వారు ఉపాధిహామీ కూలి పనులకు వెళ్తున్నారన్నారు. నేడు ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని చూస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించకుండా మోసం చేస్తున్నాయాన్నారు.

ఈ కార్యక్రమంలో బి.శీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లకు ఏపీఎల్ మంచి వేదిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర క్రికెట్ పని తీరు అద్భుతం అని ఏసీఏ అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డిలను ప్రపంచ కప్ హీరో, ఇండియా టెస్ట్ కెప్టెన్, మాజీ బిసిసిఐ సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ప్రశంసించారు. ఆదివారం డా. వైయస్సార్ ఏసీఏ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి, అంతర్జాతీయ ప్లేయర్ కె. ఎఎస్. భరత్‌తో కలిసి మాట్లాడారు. ఆంధ్రలో ప్రతిభ ఉన్న క్రికెటర్లు చాలా మంది ఉన్నారని, అలాంటి వారి ప్రోత్సాహం కోసం ఏపీఎల్ ఉపయోగ పడుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో ఆంధ్ర నుంచి మరింత మంది దేశానికి ప్రాతనిధ్యం వహించే క్రికెటర్లను తయారు చేయాలని ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్‌చంద్రారెడ్డి, ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డిలకు కృష్ణమాచారి శ్రీకాంత్ సూచించారు. ఆంధ్రలో యువ క్రికెటర్ల ప్రతిభకు కొదవలేదని అన్నారు. యువ క్రికెటర్ల ప్రతిభను గుర్తించేందుకు ఏపీఎల్ మంచి వేదిక అని అన్నారు. దీని ద్వారా జాతీయ స్థాయిలో ఆడేందుకు ఏంతో మందిని తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

క్రీడాకారుల్లో నైపణ్యాభివృద్ధి కోసం వైజాగ్ స్టేడియాన్ని ఏంతో అభివృద్ధి చేశారని అభినందించారు. ఫ్లైట్‌లో వచ్చేటప్పుడు కొందరు సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకావాలని సూచించడంతో అక్కడకు వెళ్లేందుకు తన ప్రోగ్రాంలో లేకపోయినా వెళ్లి స్వామిని దర్శించుకున్నాని వెల్లడించారు. ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన ఏపీఎల్ -1 కు బాగా ఆదరణ పెరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఏపీఎల్ -2కు మరింత ఆదరణ వచ్చిందని అన్నారు. అంతకు ముందు ఆంధ్ర క్రికెట్ సంఘం మాజీ కార్యదర్శి ఎస్.వెంకట్రావ్ పేరుతో విశాఖ స్టేడియంలో ఓ స్టాండ్‌ను కృష్ణమాచారి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పి. రోహిత్ రెడ్డి, సిఈఓ ఎం.వి.శివారెడ్డి, ఆపెక్స్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సెలబ్రిటీ చెఫ్ సంజీవ్ కపూర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా చేర్చుకోవడం ద్వారా వంటల సామర్థ్యాన్ని మెరుగుపరచడం పట్ల తన నిబద్ధతను చాటుకున్న ఇండియన్ ఆయిల్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ ఆయిల్ తన వినూత్నమైన ఇండేన్ XTRATEJ LPG బ్రాండ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రఖ్యాత సెలబ్రిటీ చెఫ్ సంజీవ్ కపూర్‌తో తన భాగస్వామ్యాన్ని సగర్వంగా ప్రకటించింది. పాక నైపుణ్యం మరియు పరిశ్రమ అంతర్దృష్టుల సంగమంగ నిర్వహించబడిన బెంగుళూరులోని ప్రతిష్టాత్మకమైన ఇండేన్ traTej Hotelier హార్మోనీ మీట్‌లో ఈ ప్రకటనను చేశారు.

ఈ కార్యక్రమంలో చెఫ్ సంజీవ్ కపూర్ నటించిన కొత్త XTRATEJ TV వాణిజ్య ప్రకటనను ఆవిష్కరించారు, అతను పాకశాస్త్ర ఆవిష్కరణ మరియు సమర్థత పట్ల ఇండియన్ ఆయిల్ యొక్క నిబద్ధతను మెచ్చుకున్నాడు. ఇది వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరిచేటప్పుడు %ఫ్రా+% వేస్టేజీని తగ్గించడం ద్వారా కస్టమర్ అంచనాలను అందుకోవడంలో కంపెనీ అంకితభావాన్ని కపూర్ ప్రశంసించారు.

మిస్టర్ వి సతీష్ కుమార్, డైరెక్టర్ (మార్కెటింగ్), ఇండియన్ ఆయిల్,ఇండేన్ XTRATEJ LPG బ్రాండ్ కోసం సరికొత్త వీడియో వాణిజ్య ప్రకటనను మిస్టర్సంజీవ్ కపూర్, మిస్టర్కెశైలేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (LPG)-HO, మిస్టర్పి గురు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & స్టేట్ హెడ్, కర్ణాటక, ఇండియన్ ఆయిల్, మరియు మిస్టర్సందీప్ శర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కార్పొరేట్ కమ్యూనికేషన్స్ & బ్రాండింగ్), HO, సమక్షంలో విడుదల చేశారు.

మిస్టర్ కెశైలేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తన ప్రసంగంలో, LPG కోసం అడిట్టివ్ ను రూపొందించడానికి R&D బృందం చేసిన గణనీయమైన కృషిని హైలైట్ చేసింది, దీని ఫలితంగా వినూత్న ఉత్పత్తి XTRATEJ పుట్టుకొచ్చింది. ఉత్పత్తి యొక్క ప్రారంభ ట్రయల్ కర్ణాటకలోని బెల్గామ్‌లో జరిగింది. అప్పటి నుండి, ఇండియన్ ఆయిల్ దాని మార్కెట్లో సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించింది. మిస్టర్ శైలేంద్ర హై-ప్రెజర్ వేరియబుల్ రెగ్యులేటర్ మరియు కమర్షియల్ LPG హెూస్ యొక్క రాబోయే ప్రారంభాన్ని నొక్కిచెప్పారు.

# ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలని తెలుగు భాష అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సీనియర్ జర్నలిస్ట్, చాన్విక ఫౌండేషన్ చైర్మన్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా పబ్లిక్ రిలేషన్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ పిలుపునిచ్చారు. విశాఖ నగర పరిధిలో గల వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో తెలుగువీర సంస్థాన్ ట్రస్ట్ నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పరభాష మోజులో పడి తెలుగు భాషను విద్యార్థి దశనుండే విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష అభివృద్ధికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి పంతులు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముందు గా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతి మాట్లాడుతూ తెలుగు భాషలో గల ముఖ్యమైన కవులు గురించి వివరించారు తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలుగువీర సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షులు దొడ్డి శివకుమార్ ను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చివరగా తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు దొడ్డి శివకుమార్ స్వీయ రచన చేసి మౌనిక పబ్లికేషన్స్ ద్వారా ప్రచురితమైన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులను ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ సత్కరించారు. ట్రస్ట్ చైర్మన్ దొడ్డి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు దుర్గారావు, ట్రస్ట్ సభ్యులు ఆడారి తేజ, రామ్ కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు తెలుగు భాష దినోత్సవం పుస్తకాన్ని పంపిణీ చేయడం జరిగింది. అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1 ప్రయోగం



**బెంగళూరు :** చంద్రయాన్ -3 ప్రయోగాన్ని విజయవంతంగా నెరవేర్చిన ఇస్రో ఇప్పుడు అదే ఉత్సాహంతో సూర్యుడి రహస్యాలను కనుగొనడానికి సిద్ధమైంది. సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టనున్నది. ఈ విషయాన్ని ఇస్రో అధికారి ఒకరు వెల్లడించారు. "ఇప్పటికే ఈ ఉపగ్రహాన్ని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)కు తీసుకొచ్చారు. పీఎస్ఎల్వీ సి57 వాహక నౌక ఆదిత్య ఎల్1ను మోసుకుని నింగిలోకి దూసుకెళ్లనుంది. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థలసాయంతో ఇస్రోసౌర అధ్యయన ప్రక్రియను చేపట్టనుంది.

**ఆదిత్యఎల్ 1 విశేషాలివే**

సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి మిషన్ ఇది. 1500 కిలోల బరువున్న శాటిలైట్ ఇది.

భూమి నుంచి సూర్యుని దిశగా 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) చుట్టూ ఉన్న కక్ష్యలో దీన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఈ కక్ష్యలోకి పంపించడం ద్వారా గ్రహణాలతో సంబంధం లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసేందుకు వీలు లభిస్తుంది.

ఆదిత్య ఎల్1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్ల నుంది. ఇందులో ప్రధానమైన విజిబుల్ ఎమిషన్ లైన్ కొరొనాగ్రాఫ్ (విఈఎల్‌సి)తోపాటు సోలార్ అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్‌లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ హై ఎనర్జీ ఎల్1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నెటోమీటర్ పేలోడ్‌లను అమర్చనున్నారు.

సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు అనువుగా ఈ పేలోడ్‌లను రూపొందించారు. ఈ పేలోడ్లు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల సాయంతో సూర్యుడి లోని పొరలైన ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి.

ఎల్ 1 ప్రదేశానికి ఉన్న సానుకూలతల దృష్ట్యా నాలుగు పరికరాలు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తాయి. మిగతా మూడు సాధనాలు సమీపంలోని సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి.

# పరవాడలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బీపీ షుగర్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, గుండె పరీక్షలు ఆర్కే, రైజ్ స్కిన్ 360, మ్యాక్సీ విజన్ హాస్పటల్ యొక్క సమక్షంలో ఉచితముగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# (గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఆగష్టు 29 "తెలుగు భాషాదినోత్సవం")



తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చరపిడుగు గిడుగు వెంకట రామమూర్తి. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్ది మందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి సృజనాత్మక శక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది.అందుకే గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు29ని "తెలుగు భాషాదినోత్సవం"గా జరుపుకుంటున్నాము మనం నేడు. గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగష్టు 29 వ తేదీ శ్రీకాకుళానికి ఉత్తరాన ఇరవై మైళ్ళ దూరంలో ముఖలింగ క్షేత్రం దగ్గర ఉన్న పర్వతాలపేట అనే గ్రామంలో జన్మించారు. అతని తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో సముద్దారు (రెవెన్యూ అధికారి) గా పనిచేస్తుండే వాడు. 1877 దాకా ప్రాథమిక విద్య ఆ ఊళ్ళోనే సాగింది. తండ్రి చోడవరం బదిలీ అయి అక్కడే విషజ్వరంతో 1875 లోనే చనిపోయాడు. విజయనగరంలో మేనమామ గారి ఇంట్లో ఉంటూ రామమూర్తి మహారాజా వారి ఇంగ్లీషు పాఠశాలలో చదువుకున్నారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. గురజాడ అప్పారావు రామమూర్తికి సహాధ్యాయి. ఆఏడే రామమూర్తికి పెండ్లి అయింది. 1880లో ముప్ఫై రూపాయల జీతం మీద పర్లాకిమిడి రాజావారి స్కూల్లో ఫస్టుఫారంలో చరిత్ర బోధించే అధ్యాపకుడైనాడు. సంసారబాధ్యత (తల్లి, ఇద్దరు చెల్లెళ్ళు) రామమూర్తిపై పడింది. ప్రైవేటుగా చదివి 1886లో ఎఫ్.ఏ., 1894లో బి.ఏ. మొదటి రెండు భాగాలు (చరిత్ర తప్ప) ప్యాసయ్యాడు. 1896లో మూడోభాగం ప్యాసై పట్టం పుచ్చుకున్నారు. ఇంగ్లీషు, సంస్కృతాలు గాక, ప్రధాన పాఠ్యాంశంగా చరిత్ర తీసుకుని రాష్ట్రంలో మొదటి తరగతిలో, రెండో ర్యాంకులో ఉత్తీర్ణుడయ్యాడు. రాజావారి ఉన్నత పాఠశాల కళాశాల అయింది. అప్పుడు అతనికి కళాశాల తరగతులకు పాఠాలు చెప్పే యోగ్యతవచ్చింది.

శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాలోని కొండ ప్రాంతాల్లో అనేకమంది సవరలు నివసిస్తున్నారు. వారు ఆదిమ నివాసులు. అక్షర జ్ఞానం, బాహ్య సమాజం అంటే తెలియని అమాయకులు. ఎంతో ఉన్నత విలువలతో జీవిస్తున్న సవరలు ఆధునిక సమాజంలో వెనుకబడి ఉండటం రామమూర్తిని బాధించింది. వీరికి చదువు చెప్పి విజ్ఞానవంతులను చేయగలిగితే వారి బతుకులు బాగుపడతాయని గిడుగు సవర భాషను నేర్చుకున్నారు. ఆరోజుల్లో అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నాడు. సవరభాషలో పుస్తకాలు వ్రాసి సొంతడబ్బుతో బడులను స్థాపించి వాటిలో పన్ని చేసే అధ్యాపకులకు జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. వాచకాలు, కథలు, పాటలు పుస్తకాలు, తెలుగు-సవర, సవర-తెలుగు నిఘంటువులను తయారు చేసారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913 లో "రావు బహదూర్" బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న, పుస్తకాలు చదవి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నాడు. 35 సంవత్సరాలు పాటు కృషిచేసి 1930లో సవర భాషలో "ఏ మాన్యువల్ ఆఫ్ సవర లాంగ్వేజ్" అనే వర్ణనాత్మక వ్యాకరణాన్ని రాశారు. 1936లో సవర-ఇంగ్లీష్ నిఘంటువు నిర్మించారు. ఆదిమ సవర జాతి గిరిజనుల భాషకు లిపిని, నిఘంటువును రూపొందించిన మహనీయుడు గిడుగు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారు చేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లోను సవర-ఇంగ్లీష్ నిఘంటువున్ని 1938లోను అచ్చువేశారు. 1934లో ప్రభుత్వం అతనికి కైజర్-ఇ-హింద్ అనే స్వర్ణ పతాకాన్ని ఇచ్చి గౌరవించింది. "సవర భాష" దక్షిణ ముండా భాష. మనదేశంలో మొట్టమొదట ముండా ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించిన వాడు గిడుగు రామమూర్తి. ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబంలో ఒక శాఖ ముండాభాషలు. ఆర్యభాషా వ్యవహర్తలు మన దేశానికి రాకముందు (క్రీ.పూ. 15వ శతాబ్ది) నుంచి వీళ్ళు మనదేశంలో స్థిరపడ్డారు. వీరిని "శబరు"లనే ఆదిమజాతిగా ఐతరేయ బ్రాహ్మణం(క్రీ.పూ.7వ శతాబ్ది)లో పేర్కొన్నారు.

ప్రపంచీకరణ ప్రభావంతో మన భాషా సంస్కృతులను పరిరక్షించుకునే ఆత్మరక్షణలో పడ్డాం. ఇది ఆత్మగౌరవ సమస్య. ఆంగ్ల భాష వ్యామోహంలో నుంచి మాతృభాష వైపు మళ్ళాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక చదువులు తల్లి భాషలో సాగితేనే జ్ఞానార్జన, ఆలోచనాశక్తిని, ప్రశ్నించేతత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించవచ్చు. ప్రభుత్వం కూడా తెలుగు చదివిన వారికి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తే తెలుగు నిత్యనూతనమై విరాజిల్లుతుంది.

ఎన్.సీతారామయ్య
ఫోన్ నెం.9440972048

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఉదయం సీతమ్మధారలో వున్న జి.వి.ఆర్ రెసిడెన్సీలో రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీ 12 మంది మహిళలకు ఉచితంగా 12 కుట్టుమిషన్లు అందజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మరియు పాస్ట్ ప్రెసిడెంట్ రొటేరియన్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆసరా చారిటబుల్ సొసైటీ మరియు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా లబ్దిదారులను గుర్తించడం జరిగింది. పరమేసు అనే సంస్థ ఈ కుట్టు మిషన్లకు సహకారం అందించింది. ఆసరా చారిటబుల్ సొసైటీ ద్వారా కుట్టు నేర్చుకున్న పేద మహిళలకు ఈ కుట్టు మిషన్లు ఉపాధి కల్పనకు ఉపయోగపడతాయని ప్రెసిడెంట్ సి. సునీత రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీకి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.రమాప్రభ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు రోటరీ అందించిన ఈ సహకారం ఎంతో ప్రయోజనం కల్గిస్తుంది, అలాగే పిల్లల కోసం కూడా సహాయపడాలని నిర్వాహకులను కోరారు. లబ్ధిదారులు సుజాత, అరుణ, సాయి గీత, రామలక్ష్మి, మౌనిక, హైమవతి, హరిత, స్వాతి, స్వప్న, సుహాసిని, కాత్యాయిని, సావిత్రి మరియు ఆసరా శ్రీనాద్, విసిసి ఆర్గనైజరు లీలావతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన రత్నాకర్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గవరపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో అనకాపల్లి అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించింది. పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు విద్యకు ఎటువంటి ఆటంకం కలుగకుండా జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి పథకాలు ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలలో నేరుగా నగదు జమ చేస్తున్నారని అన్నారు. గతంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. హాస్టల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కొణతాల భాస్కర్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, దాడి ఈశ్వరరావు, స్కూల్ పేరెంట్ కమిటీ బొడ్డెడ గంగాధర్, చైర్మన్ జి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న మరిడిమాంబ పండగ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో కోట్ని వీధిలో వెలిసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారు పండగ మహోత్సవ ఈనెల 31న జరగనున్న సందర్భంగా 84వ వార్డు ఇంచార్జ్, వైఎస్ఆర్సిపి పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి గరగల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపులో పట్టణ సిఐ దాడి మోహన్ రావు తలపై అమ్మవారి ఘటాన్ని పెట్టుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోట్నీ శ్రీనివాసరావు వెంకట పద్మ, కుమారులు యశ్వంత్ సాయి పెద్దేటి యమున ఆర్థిక సహకారంతో అమ్మవారి రథయాత్ర ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ చైర్మన్ కోట్నీ శ్రీనివాసరావు. ఆలయ మాజీ చైర్మన్ అప్పికొండ రవిశంకర్, తలారి లక్ష్మీప్రసాద్, కరణం శ్రీనివాసరావు, ధర్మకర్తలు. అలం ప్రసాద్, కోరుకొండ వాసు, సీతా నూకరాజు,కోటయర్ నాగరాజు, లకిడప్పు స్వప్న, కేతిరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి దిబ్బపాలెం విద్యార్థి యోగేంద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని దిబ్బపాలెం జడ్పీ హై స్కూల్ పదో తరగతి విద్యార్థి సిరస పల్లి యోగేంద్ర ఒంగోలు ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి అర్హత సాధించారని పాఠశాల హెడ్మాస్టర్ జి.ఉమామహేశ్వర రావు తెలిపారు. గ్రామ సర్పంచి పీలా ఉష అప్పారావు ఎంపీటీసీ పి. అచ్చియమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లపు రామచంద్రరావు, యోగేంద్రను అభినందించారు.

# బిఆర్‌టి కాలనీలో త్వరలోనే కాలువల నిర్మాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక బి ఆర్ టి కాలనీలో పూర్తిస్థాయిలో కాలువల నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. స్థానిక బి ఆర్ టి కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అందజేశారు. అలాగే స్థానికులు కొంతమంది వ్యక్తిగత సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కాలనీలో కాలువలు లేకపోవడంతో తమ చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయిన వెంటనే, గ్రామం మొత్తం మీద పూర్తిస్థాయిలో కాలువలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంభద్రపురం కాలనీ ప్రజలతాగునీటి అవసరాల కోసం 10.30 లక్షల రూపాయలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో పల్లెలు ప్రగతి బాట పట్టాయని, ఇప్పటివరకు గ్రామాలలో చాలావరకు సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాము గ్రామాలకు వెళుతున్నప్పుడు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అమర్నాథ్ వెల్లడించారు. గ్రామాలలో కనీస వసతుల నిర్మాణానికి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు, నిధులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని, గత ప్రభుత్వాలేవీ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని



ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నందు వల్లనే ప్రజా ప్రతినిధులు ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని, ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మడం లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. ప్రజాహితం కోరుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ఆయన తిరిగి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నేత ఎల్లపు రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాలయంలో సామూహిక వ్రతాలు, పూజలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సిరసపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ సీతారాముల ఆలయము నందు ప్రతిష్ఠ చేసి ఉన్న ఉపాలయాములు శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక స్వామి మరియు శ్రీశ్రీశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి శ్రావణ శుద్ధ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు ఘనంగా జరిగాయి భక్తులు అనేక సంఖ్యలో వ్రతము ల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా అర్చకులు శంకరశర్మ ఈ విధంగా వివరించారు ఆలయంలో వైశాఖమాసం నాడు మరియు శ్రావణమాసం మరియు కార్తీక మాసం



ఆలయంలో పౌర్ణమి ఏకాదశి దినములు శ్రీశ్రీశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి యొక్క వ్రతములు సామూహికంగా చేయించ బడునని అదేవిధంగా మహాశివరాత్రి నాడు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము వినాయక నవరాత్రుల నందు గణపతి హోమం శ్రీరామ నవమి రోజు శ్రీశ్రీశ్రీ సీతారాముల యొక్క కళ్యాణము జరుగునని తెలియజేశారు.

నూతనంగా వివాహమైన దంపతులు మరియు భక్తులు అందరూ వారి యొక్క పెళ్లిరోజు పుట్టినరోజులు శుభ కార్యము నందు ప్రత్యేకించి సత్యనారాయణ స్వామి వారి యొక్క వ్రతములు చేయించు కుంటారని తెలిపారు మరియు ఈ ఏవిధమైన పూజా కార్యక్రమలకు ఆలయ అర్చకులను, కమిటీ సభ్యులను సంప్రదించవలసిందిగా భక్తులను వారు ఈ సందర్భంగా కోరారు.

# సమస్యల పరిష్కారానికి రాజీయే రాజ మార్గం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంపూర్ణ విషయ పరిజ్ఞానంతో ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు అలవరచుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు పేర్కొన్నారు. దీనివల్ల వ్యవస్థలో లోపాలను సరిదిద్దుకోవచ్చు అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయం, మండల న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్త నిర్వహణలో ఆదివారం శ్రీగౌరీ గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ సమస్యనైనా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకో వచ్చని, అందుకు లోక్ అదాలత్ దోహద పడుతుందన్నారు. వివాదాల పరిష్కారానికి ప్రభావంతమైన సాధనం లోక్ అదాలత్ అని అన్నారు. అల్పాదాయ వర్గాల ప్రజలకు లోక్‌అదాలత్ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్‌లో ఉన్న వివాదాలు/ కేసులను సామరస్యంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే/ రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. వ్యయప్రయాసలు ఏమీ లేకుండా కక్షిదారులకు మేలు చేసేలా ఉన్న లోక్ అదాలత్ సేవలను క్షేత్ర స్థాయిలో ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ప్రచారం చేయాలని గంగరాజు పిలుపునిచ్చారు. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.వి.విజయలక్ష్మి, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శివకిరణ్‌లు మాట్లాడుతూ సత్వర న్యాయానికి, న్యాయ సహాయానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటులో న్యాయాన్ని ఉంచడమే లోక్‌అదాలత్ లక్ష్యమన్నారు. సమాచార హక్కు, వినియోగదారుల రక్షణ, మానవ హక్కులు, ప్రజారోగ్యం, మహిళ, గృహ హింస, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార నిరోధక మొదలగు ప్రజా ప్రయోజన చట్టాలు, ప్రాథమిక హక్కులు, విధులు, ఎఫ్.ఐ.ఆర్., మనోవర్తి అంశాల గురించి వారు సమావేశంలో వివరించారు. శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ చొక్కాపు అప్పలనాయుడు, గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, కోశాధికారి భీశెట్టి కృష్ణఅప్పారావు, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తులను శ్రీగౌరీ గ్రంథాలయం సత్కరించింది.

**ముగిసిన టైలరింగ్ ఉచిత శిక్షణా తరగతులు**

జన శిక్షణా సంస్థాన్ సహకారంతో మూడు నెలలుగా శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కుట్టు శిక్షణా తరగతులు ముగిసాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు న్యాయమూర్తులు జి.గంగరాజు, బి.వి.విజయ లక్ష్మి, ఎం.శివకిరణ్‌లు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్ చొక్కాపు అప్పలనాయుడు, శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, టైలరింగ్ శిక్షకురాలు రాపేటి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ కేంద్రం ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):**

హార్ట్‌ఫుల్ మెడిటేషన్ చేయడం వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవచ్చని థర్డ్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, ఎం.శివకిరణ్ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్‌లో ఉన్న శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉచితంగా ఆరువందల గొడుగులను పంపిణీ చేశారు. కోలపర్తి జయ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జడ్జి శివకరణ్ మాట్లాడుతూ యోగా అభ్యాసం వల్ల ఆలోచనాశక్తి పెరిగి, భార్యాభర్తల మధ్య స్నేహం కలిగి జీవితాన్ని సాగిస్తారని అన్నారు. అలాగే కుటుంబ బాంధవ్యాలు కూడా పెరుగుతాయి అన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కే.చిట్టిబాబు, రాంబిల్లి మండలం డిప్యూటీ తహసీల్దార్ శేషుబాబు, హార్ట్‌ఫుల్నెస్ డాక్టర్ కె.వి.కే రావు, హార్ట్‌ఫుల్‌నెస్ కోఆర్డినేటర్ మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెండితెర మన్మధుడు నాగార్జున పుట్టినరోజు (ఆగస్ట్ 29)

అక్కినేని నాగార్జున ఆగష్టు 29, 1959న చెన్నైలో జన్మించిన ప్రసిద్ధ తెలుగు సినిమా నటులు, నిర్మాత. నాగార్జున సుప్రసిద్ధ సినీ నటులైన అక్కినేని నాగేశ్వర రావు, అన్నపూర్ణ దంపతుల రెండవ కుమారుడు. నాగార్జున హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. తరువాత మద్రాస్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. ఇతని ప్రథమ వివాహం ఫిబ్రవరి 18, 1984న లక్ష్మితో జరిగింది. ఈమె ప్రసిద్ధ నటుడు వెంకటేష్‌కు సోదరి. వీరిరువురు విడాకులు తీసుకున్నారు. తరువాత 1992 జూన్ నెలలో నాగార్జున శివ చిత్రంలో సహనటి అయిన అమలను వివాహమాడారు. నాగార్జునకు ఇద్దరు కుమారులున్నారు. మొదటి కుమారుడు నాగ చైతన్య మొదటి భార్య కొడుకు. అఖిల్ రెండవ భార్య కొడుకు.

నాగార్జున మొదటి చిత్రం విక్రం, 1986 మే 23లో విడుదల అయింది. తరువాత నాలుగు చిత్రాలలో నటించిన పిమ్మట, ఈయన మజ్ను సినిమాలో విషాద కథానాయకుడి పాత్ర పోషించారు. విషాద పాత్రలు పోషించటంలో నాగార్జున తండ్రి, నాగేశ్వరరావు సుప్రసిద్ధులు. నాగార్జున, తన తండ్రితో కలసి మొదటిసారిగా కలెక్టరుగారి అబ్బాయి చిత్రంలో నటించారు.



సినీనటి శ్రీదేవితో నటించిన ఆఖరి పోరాటం సినిమా నాగార్జునకు మంచి విజయాన్ని అందించింది. ఈ చిత్రం 12 కేంద్రాలలో 100 రోజులు ఆడింది. తరువాత మణిరత్నం దర్శకత్వం వహించిన ప్రేమకథా చిత్రం గీతాంజలి భారీ విజయాన్ని సాధించింది. అద్భుతమైన సంగీతం, మంచి కథతో వచ్చిన ఈ చిత్రం నాగార్జునను ప్రేమ కథా చిత్రాల నాయకుడిగా నిలబెట్టింది. ఇది మణిరత్నం నేరుగా తెలుగులో దర్శకత్వం వహించిన ఏకైక చిత్రం. రాంగోపాల్ వర్మ దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం శివ, ఈ రెండు చిత్రములు పెద్ద విజయం సాధించి ఇతనిని విజయవంతమైన తెలుగు కథానాయకుల సరసన నిలబెట్టాయి. నాగార్జున నూతన దర్శకులను ప్రోత్సహించి తాను నిర్మించే సినిమాలకు దర్శకత్వము వహించే అవకాశము ఇస్తాడన్న పేరు ఉంది. నాగార్జున ఫిలింఫేర్ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. శివ చిత్రాన్ని హిందీలో శివ అనే పేరుతోనే పునర్నిర్మించి బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టారు. ఈ చిత్రం హిందిలో కూడా భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రెసిడెంట్ గారి పెళ్లాం, హలో బ్రదర్ వంటి చిత్రాలు ఈయనకు మాస్ హీరో అన్న పేరును తెచ్చిపెట్టాయి. ఆ తరువాత కృష్ణ వంశీ దర్శకత్వములో విడుదలైన నిన్నే పెళ్లాడుతా భారీగా విజయవంతమయ్యింది. ఆ తరువాత అన్నమయ్య చిత్రములో వాగ్గేయకారుడు అన్నమయ్య పాత్రను పోషించే సవాలును స్వీకరించి విజయం సాధించారు. ఈ సినిమా 42 కేంద్రాలలో 100 రోజులు పైగా నడిచింది. ఈ చిత్రానికి గాను నాగార్జున మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. ఈ చిత్రంలో నాగార్జున కనపర్చిన అద్భుత నటనకు ప్రేక్షకుల నుండే కాకుండా విమర్శకుల నుండి కూడా అనేక ప్రశంసలు లభించాయి. అన్నమయ్య చిత్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు.

2006లో నాగార్జున శ్రీ రామదాసులో ముఖ్య పాత్రైన రామదాసు పాత్రను పోషించి విమర్శకుల ప్రశంశలందుకున్నారు. ఈ చిత్రానికి కె.రాఘవేంద్రరావు దర్శకత్వము వహించారు. ఈ చిత్రంలో నటనకు గాను నాగార్జున రాష్ట్ర ప్రభుత్వం నుండి మూడవ సారి ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. 2008వ సంవత్సరంలో వచ్చిన కింగ్ సినిమాలో నాగార్జున చేసిన అద్భుత నటనకు విమర్శకుల నుండి కూడా ప్రశంసలు వచ్చాయి.

1997- నిన్నే పెళ్ళాడతా సినిమా నిర్మించినందుకు గాను తెలుగులో ఉత్తమ చిత్రంగా జాతీయ చలనచిత్ర పురస్కారం అందుకున్నారు. 1998- అన్నమయ్య సినిమాలో నటించినందుకు జాతీయ స్థాయి ప్రత్యేక జ్యూరీ పురస్కారం అందుకున్నారు. 2011 - రాజన్న సినిమాకి గాను నంది ప్రత్యేక జ్యూరీ పురస్కారం, 2006 - శ్రీ రామదాసులో నంది ఉత్తమ నటుడు, 2002 - సంతోషంలో నంది ఉత్తమ నటుడు, 1997 - అన్నమయ్యలో నంది, ఉత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నారు . వైవిధ్యమైన పాత్రాలను పోషిస్తూ వెండి తెర నవ మన్మధుడుగా తెలుగు చలన చిత్ర రంగంలో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారు.

డా. జె. వి. ప్రమోద్ కుమార్,
పైడి మెట్ట. 9490833108.

# ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి విజయ రెసిడెన్సి హెటల్లో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు మొల్లి రమణబాబు ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు సంఘ సభ్యులుగా నియామక పత్రాలు పొందడం జరిగిందన్నారు. ఈ సంఘం చాలా కాలం నుండి బీసీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత విశాఖ జిల్లాలో ఎంతో అభివృద్ధి చేశారని రాజధానిగా ఏర్పాటు చేసిన తర్వాత మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని భోగాపురం ఎయిర్పోర్ట్ గాని, డేటా సెంటర్ గాని విశాఖ అభివృద్ధిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాయన్నారు. అనకాపల్లి ని జిల్లాగా ఏర్పాటు చేసినందుకు శ్రీ జగన్మోహన్ రెడ్డి కి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యావంతులైన మరియు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారికి ఓటర్లుగా మార్చే కార్యక్రమం జరుగుతుందని తద్వారా బీసీల అభివృద్ధికి తోడ్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనకాపల్లి జిల్లాలో పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం వల్ల జిల్లా అభివృద్ధి కొంత మందగించింది, అధికారులపై పూర్తి ఒత్తిడిని తీసుకువస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ, నూకాంబికా దేవస్థానం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వీటిలో సంఘ నాయకులను సభ్యులను భాగస్వామ్యం కావాలని కోరమన్నారు.

బిసి రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కొణతాల అప్పలరాజు మాట్లాడుతూ బీసీలు సంఘటితంగా సంఘ అభివృద్ధికి పనిచేయాలని అన్నారు గౌరవ సలహాదారులుగా సిహెచ్ మహేష్ అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షులుగా లొడగల శ్రీదేవి యూత్ కమిటీ మెంబర్గా మాస్వరపు అప్పారావు బండారు శ్రావణ్ కుమార్ మరియు అనకాపల్లి పట్టణ కమిటీ నియోజకవర్గ కమిటీ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా అనుపమ విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎలమంచిలి ప్రసాద్ పెందుర్తి నియోజకవర్గం అధ్యక్షులుగా ఇసురపు వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శంకర్ ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా విభాగం కె ఉమామహేశ్వరి వాడు చీపురుపల్లి అధ్యక్షులు మాస్వరపు వెంకయ్య నాయుడు పోలమరశెట్టి రామకృష్ణ,సన్నాడ జగ్గప్పారావ్ సింహా శ్రీను నాగులపల్లి వెంకటేష్ నాగరాజు శేఖర్ కుమార్ మరియు బీసీ కార్యవర్గ సభ్యులు గాజువాక నుంచి ఎలమంచిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "సమృద్ధిని పెంపొందించడం మరియు రైతు సంఘాల సాధికారతను ప్రారంభించడం అనేది సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించడానికి ఫ్లిప్‌కార్ట్ ఫౌండేషన్ యొక్క నిబద్ధతలో కీలకమైన అంశం. టెక్నోసర్వ్ తో మా భాగస్వామ్యం ఈ విజన్‌కు నిదర్శనం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఆధ్వర్యంలోని ఫ్లిప్‌కార్ట్ ఫౌండేషన్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను శక్తివంతం చేయడం మరియు వ్యవసాయ సమాజాల కోసం స్థిరమైన అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు లాభాపేక్ష లేని ఆర్థిక అభివృద్ధి సంస్థ అయిన టెక్నోసర్వ్ తో భాగస్వామ్యం చేసుకుంది. మెరుగైన మార్కెటింగ్, బ్రాండింగ్ మరియు ప్యాకేజింగ్ ద్వారా తమ వ్యాపార అవుట్‌పుట్‌ను మెరుగుపరచుకోవడానికి ఈ కార్యక్రమం FPOలకు మద్దతు ఇస్తుంది. ఈ ప్రాజెక్టును మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో 12 నెలల పాటు అమలు చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రలోని ఎనిమిది ఎఫ్‌పిఓలకు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు ఎఫ్‌పిఓలకు శిక్షణ కూడా ఇవ్వనున్నారు. దాదాపు 7000 మందికి పైగా ప్రత్యక్ష మరియు పరోక్ష లబ్ధిదారులు కాగల ఈ కార్యక్రమం లో దాదాపు 50% మంది వ్యవసాయ కుటుంబాలకు చెందిన మహిళలు ఉండనున్నారు, ఈ కార్యక్రమం రెండు రాష్ట్రాల్లోని రైతుల జీవనోపాధిలో సానుకూల పరివర్తన తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, బ్రాండ్ ఆస్తులను సృష్టించటానికి మరియు నిర్వహించడానికి, సమర్థవంతమైన మార్కెటింగ్ వ్యూహాలను రూపొందించడానికి మరియు దృశ్యమానతను మెరుగుపరచడానికి కీలకమైన %ఖీూా% సభ్యులకు నైపుణ్యాలను అందించే ప్రత్యేక శిక్షణ వర్క్‌షాప్‌లు కూడా ఉంటాయి. ప్యాకేజింగ్ రూపకల్పన మరియు పరిష్కారాలపై తగిన పరిజ్ఞానం అందించడానికి, షెల్ఫ్-లైఫ్ విస్తరణను మెరుగ్గా చేయడానికి, ఆహార భద్రతను నిర్ధారించడానికి, వ్యాపార వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి వర్క్‌షాప్‌లు కూడా ఉంటాయి. అదనంగా, FPO బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు లీడ్ రైతులతో ఫాలో-అప్ సెషన్‌లతో సహా మార్కెటింగ్ నిపుణుల మద్దతు తో శిక్షణానంతరం వారికి వ్యూహాత్మక సలహాలను అందించటం లో మరియు అమలు పరంగా సవాళ్లను పరిష్కరించడంలో వారికి సహాయపడుతుంది.

ఈ భాగస్వామ్యం గురించి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, "సమృద్ధిని పెంపొందించడం మరియు రైతు సంఘాల సాధికారతను ప్రారంభించడం అనేది సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించడానికి ఫ్లిప్‌కార్ట్ ఫౌండేషన్ యొక్క నిబద్ధతలో కీలకమైన అంశం. టెక్నోసర్వ్ తో మా భాగస్వామ్యం ఈ విజన్‌కు నిదర్శనం. FPO కు శిక్షణ ఇవ్వడం మరియు బలోపేతం చేయడం ద్వారా, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన జ్ఞానం మరియు సాధనాలతో సన్నద్ధం చేయడం మరియు రెండు రాష్ట్రాలలో వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము. సమిష్టిగా మేము స్థిరమైన వృద్ధికి విత్తనాలను నాటడానికి, రైతులకు ఉజ్వల భవిష్యత్తును పెంపొందించడానికి మరియు ఈ ప్రాంతాలలో జీవనోపాధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తాము..." అని అన్నారు

# ట్రైనీ అధికారుల జిల్లా పర్యటన ప్రారంభం



**విజయనగరం:** జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరు, వారి జీవన విధానం, ప్రభుత్వ పథకాల ద్వారా వారు ఏవిధంగా ప్రయోజనం పొందుతున్నారనే అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం, పరిశోధన కోసం యువ సివిల్ సర్వీసుల అధికారుల బృందం చేపట్టిన జిల్లా పర్యటన సోమవారం నుంచి ప్రారంభమైంది. ముస్సోరిలోని బి.ఎన్.యుగంధర్ గ్రామీణ ప్రాంతాల అధ్యయన సంస్థలో శిక్షణ పొందుతున్న 14 మంది ఐ.ఏ.ఎస్.ట్రైనీలు జిల్లా పర్యటన కోసం ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. రెండు బృందాలుగా వారు విడిపోయి ఒక బృందం ఎస్.కోట మండలం పల్లపుదుంగాడ, మరో బృందం గంట్యాడ మండలం దిగువ కొండపర్తి గ్రామాల్లో సెప్టెంబరు 2వ తేదీ వరకు క్షేత్రస్థాయి పర్యటన జరుపనున్నారు. ఆరురోజుల పాటు వారు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లోనే బస చేస్తూ గ్రామీణుల జీవనాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేయనున్నారు.

చైతన్య ఖెమానీ నేతృత్వంలోని ఒక బృందం గంట్యాడ మండలం దిగువ కొండపర్తిలో పర్యటిస్తుండగా ఈ బృం దంలో శివరంజని, భారతీ మీనా, ప్రిన్స్ కుమార్, రమేష్‌చంద్ మీనా, మొయిన్ అహ్మద్, అయేషా ఫాతిమా వున్నారు.

రెండో బృందానికి పూజామీనా నేతృత్వం వహిస్తుండగా ఈ బృందం ఎస్.కోట మండలం పల్లపుదుంగాడలో పర్యటిస్తోంది. యీ బృందంలో సోలంకి నయన్ జయంతిలాల్, రాహుల్ శ్రీవాస్తవ, రవికాంత్ మీనా, నయన్ గౌతమ్, వి.ఎస్.అంజనాకృష్ణ, ఇషాన్ సిన్హా తదితరులు వున్నారు.

ఎస్.కోట మండలంలో పర్యటిస్తున్న బృందం సభ్యులు సోమవారం పల్లపుదుంగాడలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. గ్రామస్థుల జీవనోపాధి కోసం డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. పాఠశాల ఉపాధ్యాయులతోనూ మాట్లాడి విద్యా పరిస్థితులను తెలుసుకున్నారు.

# అడ్డాం గ్రామంలో కాలువల నిర్మాణానికి ఏడు లక్షలు మంజూరు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలం అడ్డాం గ్రామంలో ప్రధాన మార్గంలో కాలువల నిర్మాణానికి ఏడు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. అడ్డాం గ్రామంలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. స్థానికులు గ్రామాల్లో కాలువలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా, సచివాలయ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం 20 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామని, ఇందులో ఏడు లక్షల రూపాయలతో కాలువల నిర్మాణం చేపడతామని చెప్పారు. గ్రామంలో ఇంకా కొంతమందికి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్న విషయం తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ వాటిని అర్హులైన వారి అందరికీ అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఇదిలా ఉండగా సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సంక్షేమానికి మారుపేరు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, తమ ప్రభుత్వంలో పేదరికం చాలావరకు నిర్మూలన జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఇందులో ఎవరికి ఎటువంటి సందేహం అవసరం లేదని అమర్నాథ్ అన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, దంతులూరి శ్రీధర్ రాజు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరులకు నివాళి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గములో గల రాంబిల్లి మండలం సిపిఎం పార్టీ మండల శాఖా కార్యదర్శి జి.దేముడు నాయుడు ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామిల 23వ వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000వ సంవత్సరం టీడీపీ ప్రభుత్వ హయాంలో పెరిగిన విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగిన బషీర్ బాగ్ పోరాటంలో ముగ్గురు మృతి చెందగా వందలాది మంది బుల్లెట్ గాయాలపాలై ఆసుపత్రి పాలయ్యారన్నారు.ఈ ఘటనతో సుమారు 15 సంవత్సరాల పాటు కరెంట్ చార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు సాహసించలేదన్నారు.మరలా ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న తరహా పరిశ్రమలపై, ప్రజలపై కరెంట్ చార్జీల మోత మోగించడం సరికాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంట్ చార్జీలు పెంచడం అన్యాయమన్న జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రస్తుతం సర్ చార్జీలు,సర్దుబాటు చార్జీలు అంటూ ప్రజలపై వేల కోట్ల భారాన్ని మోపడం ఏ మాత్రం సరికాదన్నారు. అటు మాజీ చంద్రబాబు నాయుడైన ఇటు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అయినా దొందుకు దొందేనని విమర్శించారు.అనంతరం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కరెంట్ బిల్లులను దహనం చేశారు.కరెంట్ ఛార్జీలు తగించకపోతే ఉద్యమాలకు వెనకాడబోమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సి.హెచ్.శివాజీ, సి.హెచ్. పవన్ కుమార్, అప్పలరాజు, వై.రాము, సి.హెచ్.రామకృష్ణ, ఎస్. పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చెబుదాంకు 146 వినతులు



**విజయనగరం:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వచ్చే వినతులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి వినతిని ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి ఆయా అర్జీదారులు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా పరిష్కరించిన వినతుల్లో అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతులపై జాయింట్ కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఆయా వినతులను పరిష్కరించినట్టు సంబంధిత ప్రభుత్వ శాఖలు తెలియజేసినప్పటికీ అర్జీదారులు మాత్రం వాటి పరిష్కారం పట్ల సంతృప్తి వ్యక్తంచేయడానికి గల కారణాలపై ఆయా శాఖల అధికారులతో ఆరా తీశారు. గృహనిర్మాణ సంస్థకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ఆశాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్ వివరణ ఇచ్చారు.

**గ్రీవెన్స్‌కు 146 వినతులు**

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమానికి 146 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 110, ఏపిఇపిడిసిఎల్ కు 01, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు 10, జిల్లా పంచాయతీ అధికారికి 09, మునిసిపల్ శాఖకు 12, డి.ఆర్.డి.ఏ.కు 17, గ్రామవార్డు సచివాలయ శాఖకు 03 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్(కె.ఆర్.ఆర్.సి) సూర్యనారాయణ, భూసేకరణ అధికారులు బి.సుదర్శన దొర, పద్మలత తదితరులు వినతుల స్వీకరణ చేపట్టారు.

# 38వ నేత్ర దాన పక్షోత్సవాలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సోమవారం నాడు 38వ జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు నేత్రదానం చేయాలని మనిషి సజీవంగా లేనప్పటికీ వారి నేత్రాలు వేరొకరికి ఉపయోగపడతాయని అలా ఉపయోగపడే నేత్రాన్ని మరొకరికి కంటి చూపునిచ్చిన వారమవుతాము కనుక అందరూ నేత్రదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అప్మాలజీ టెక్నీషియన్ లీల, జయ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ సంస్థ కార్యదర్శి లలితకు నివాళులు



**విజయనగరం:** నగరంలో సోమవారం తెల్లవారు ఝామున గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎస్.లలిత మృతికి జిల్లా అధికారులు సంతాపం తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో పాటు జిల్లా అధికారులు లలిత మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిముషాలు పాటించారు. విధుల పట్ల ఎంతో బాధ్యతగా వుంటూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో మంచి సంబంధాలు గల ఒక సన్నిహిత అధికారిని కోల్పోయామని పలువురు పేర్కొన్నారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేపట్టనున్నందున వచ్చే నెల ఏడో తేదీ నుండి అమ్మవారి మూల విరాట్ దర్శనాలు నిలుపుదల చేస్తున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్ తెలిపారు. స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయం 80 సంవత్సరాల క్రితం నిర్మించినందున భక్తుల భద్రత దృష్ట్యా భవిష్యత్తులో భక్తుల పెరుగుదలకు క్రమానుగుణంగా, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ పునర్నిర్మానం పనులు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఆలయ దేవాదాయ శాఖ ఇంజనీర్లు స్థపత్తులతో చర్చించి నూకాంబిక అమ్మవారి మూల విరాట్‌కు రక్షణ కల్పిస్తూ ఆలయ పునర్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఆలయ పునర్నిమాణం రాతితో జరుగుతుందని, పెట్టి మండపం పనులు 3.05 కోట్ల రూపాయలతో గర్భాలయం మొత్తం రాతి కట్టడంతో నిర్మించడం జరుగుతుందని, ఆలయ గోపురం మాత్రం ఇటుకలతో నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రాకార మండపం ప్రత్యేక పొడవు 98 అడుగులు, వెడల్పు 60 అడుగులు ఉన్న వాటి నిర్మాణం చేపట్టిన తర్వాత తూర్పు దిశగా ఉన్న తొమ్మిది అంతస్తుల రాజగోపురం కలిపేలా అదనంగా దక్షిణం పడమర ఉత్తరం వైపులా మూడు అంతస్తుల నూతన రాజగోపురాలు, పొడవు 175 అడుగులు వెడల్పు 94 అడుగులతో విశాలమైన హిందూ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేద పండితుల సలహాలు సూచనలు మేరకు అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం చేపట్టే సందర్భంగా వచ్చే నెల 7వ తేదీ నుండి అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు నిలిపివయడం జరుగుతుందన్నారు. దేవస్థాన కళ్యాణ మండపంలో బాలలాయంలోని శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తుల దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఆలయ పర్యవేక్షకులు దాడి జైవీర్ ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణం డిజైన్‌ను విలేకరులకు చూపించారు. భక్తుల సహకారంతో అమ్మవారి ఆలయం నిర్మాణం పనులు త్వరితగతినే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయం నిర్మాణం పూర్తి అయితే భక్తులు రోడ్డుపై బారులు తీరే పరిస్థితి ఉండదని ఆయన తెలిపారు.

# ఏయూలో డిజిటల్ కాగ్నిటివ్ థెరఫీ సెంటర్ ఏర్పాటు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డిజిటల్ కాగ్నిటివ్ థెరఫీ సెంటర్ ఏర్పాటు అయింది. కెనడాకు చెందిన ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ ఏయూతో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా అధునాత డిజిటల్ టెక్నాలనీ సాఫ్ట్‌వేర్‌ని ఏయూకు అదించింది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలోని నార్త్ క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో విద్యార్థులతో కలసి ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ సిఈఓ డాక్టర్ వినయ్ సింఘ్‌తో ప్రారంభింప చేసారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నూతన డిజిటల్ టెక్నాలజీ సహాయంతో ఒత్తిడి, డిప్రషన్, ఆత్మహత్య భావనలు ఉంటే వెంటనే గుర్తించడం సాధ్యపడుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంప్రదాయ విధానాల కంటే వేగంగా విద్యార్థి మానసిక పరిస్థితిని గుర్తించే డిజిటల్ టెక్నాలజీ ఏయూకు అందుబాటులోకి వచ్చిందని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. దీని సహాయంతో విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసి అవసరమైన వారికి వెంటనే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సౌత్ క్యాంపస్‌లో మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

# 43,900 మందికి రూ.29.44 కోట్ల విద్యాదీవెన




విజయనగరం: జిల్లాలోని 43,900 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి, ముస్లిం, కాపు, క్రిష్టియన్ విద్యార్థులకు విద్యాదీవెన పథకం క్రింద రూ.29,44,44,873 విడుదల అయ్యింది. చిత్తూరు జిల్లా నగరిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో, ఈ మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి, విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి విద్యాదీవెన చెక్కును విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి బి.రామానందం, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఎం.యశోధనరావు, గిరిజన సంక్షేమాధికారి టి.చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్**

జిల్లాలో విద్యాదీవెన పథకం క్రింద ఈ ఏడాది ఏప్రెల్ నుంచి జూన్ త్రైమాసికానికి సంబంధించి, 35,635 మంది బిసి విద్యార్థులు, 4,033 మంది ఎస్‌సి, 2,391 మంది ఈబిసి, 900 మంది కాపు, 655 మంది ఎస్‌టి, 248 మంది ముస్లిం, 38 మంది క్రిష్టియన్ విద్యార్థులకు మొత్తం రూ.29.44 కోట్లు జమ చేశారు. వీరిలో బిసిలకు రూ.23,46,12,14, ఎస్‌సిలకు రూ.2,82,22,246, ఈబిసిలకు రూ.1,91,40,311, కాపు విద్యార్థులకు రూ.67,49,117, ఎస్‌టిలకు రూ.36,79,342, ముస్లింలకు రూ.16,60,056, క్రిష్టియన్ విద్యార్థులకు రూ.3,80,887 పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్ జమ అయ్యింది. విద్యార్థుల తల్లులు మరణించిన పక్షంలో, వారి సహజ సంరక్షకుడి ఖాతాలో నగదు జమ చేశారు.

**నియోజకవర్గాల వారీగా..**

బొబ్బిలి నియోజకవర్గంలో 6,615 మందికి రూ.4,90,63,690, చీపురుపల్లిలో 5,567 మందికి రూ.3,42,22,155, గజపతినగరంలో 6,952 మందికి రూ.4,42,73,324, నెల్లిమర్లలో 5,709 మందికి రూ.3,60,96,395, రాజాంలో 6,933 మందికి రూ.4,57,26,965, సాలూరులో 1,104 మందికి రూ.68,82,405, ఎస్.కోటలో 5,757 మందికి రూ.3,86,55,325, విజయనగరం నియోజకవర్గంలో 5,263 మందికి రూ.3,9524,614, మొత్తం 43,900 మంది విద్యార్థులకు రూ.29 కోట్ల, 44లక్షల, 44వేల, 873 నగదు జమ కానుంది.




# క్యాన్సర్ హాస్పిటల్‌కు విరాళం ఇచ్చిన స్పందన చేయూత ఫౌండేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన చేయూత ఫౌండేషన్, విశాఖపట్నం వారు లయిన్స్ క్యాన్సర్ మరియు జనరల్ హాస్పిటల్, విశాఖపట్నం వారికి లక్షా యాభై వేల రూపాయల విరాళం అందించారు. కేన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య లయిన్ వి. ఉమామహేశ్వరరావుకి స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ లయిన్ ఈపూరి బుచ్చిరాజు ఈ విరాళాన్ని అందచేశారు. ఈ విరాళం అంతా ఫౌండేషన్ సభ్యుల సహాయ సహకారం అని అన్నారు. ఫౌండేషన్ 2021లో స్థాపించి 800 మంది దాతలు సహకారంతో పేదలకు మెడికల్ సహాయం, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ట్రైబల్ ప్రజలకి సహాయం, ఆశ్రమాలకు నిత్య అన్నదానం, ఒంటరి మహిళలకు పెన్షన్స్, గ్రామీణ మహిళలకు కుట్టు మెషీన్ల సహకారం, ఆశ్రమం పిల్లలను దత్తతతో చదివించుట, స్కూలుకు సహాయం, పెర్మనెంట్ ప్రాజెక్ట్ ఇలా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపి క్యాన్సర్ హాస్పిటల్ పున నిర్మానంలో భాగస్వాములు అయినందుకు మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య లయిన్ వి.ఉమామహేశ్వర రావు అభినందనలు తెలియచేసారు. కార్యక్రమంలో స్పందన అడ్వైసర్ లయిన్ ఎం.ఎం.స్.మూర్తి పాల్గొన్నారు.



# పరవాడలో వైభవంగా పైల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినెటర్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, అనకాపల్లి వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేయించి, దుశ్శాలువాతో సత్కరించి, గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీవాత్సవ్, పెందుర్తి జెడ్పీటీసీ ఇప్పిలి కనకరాజు, పరవాడ జెడ్పీటీసీ పి.ఎస్. రాజు, పరవాడ ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి, ఎమ్మెస్ఎంఇ డైరెక్టర్ నదియా, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మండల అధికారులు, వై.సి.పి ముఖ్య నాయకులు, పైల అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హన్‌మాన్ చాలీసా పారాయణలో పాల్గొను
# భక్త బృందముల వివరములు
### ప్రారంభం : 02-09-2023 సాయంత్రం

1. సా. 6 గం. నుండి రా. 8 గం. వరకు :
   శ్రీమతి పద్మగారు, శంకర మఠం
2. రా. 8 గం. నుండి రా. 10 గం. వరకు :
   శ్రీ పి.శ్రీనివాసరావు గారు, శ్రీ శంకరమఠం
3. రా. 10 గం. నుండి రా. 12 గం. వరకు :
   రాఘవేంద్ర మిశ్రా హనుమాన్ భక్తబృందం

**ఆదివారం, సెప్టెంబరు 3, 2023**

4. రా. 12 గం. నుండి రా. 02 గం. వరకు :
   శ్రీ ఎస్.వీరభద్రరావు గారు, భక్త బృందం
5. రా. 02 గం. నుండి తె. 05 గం. వరకు :
   శ్రీ రామారావు గారు, భక్త బృందం
6. తె. 05 గం. నుండి ఉ. 08 గం. వరకు :
   శ్రీ లోకేశ్వరరావు గారు, భక్త బృందం
7. ఉ. 08 గం. నుండి ఉ. 10 గం. వరకు :
   శ్రీమతి మంజుల గారు, సత్యసాయి భజన మండలి
8. ఉ. 10 గం. నుండి మ. 12 గం. వరకు :
   శ్రీమతి వనజ గారు, భక్త బృందం
9. మ. 12 గం. నుండి మ. 03 గం. వరకు :
   శ్రీ నగేష్ గారు, భక్త బృందం
10. మ. 03 గం. నుండి సా. 05 గం. వరకు :
    శ్రీమతి కృష్ణవేణి గారు, భక్త బృందం
11. సా. 05 గం. నుండి సా. 06 గం. వరకు :
    శంకరమఠం భక్త బృందం

# నిర్వాహక బృందం

1. సా. 6 గం. నుండి రా. 10 గం. వరకు :
   శ్రీ ఆదినారాయణ గారు, శ్రీ డి.శ్రీనివాస్ గారు
2. రా. 10 గం. నుండి రా. 12 గం. వరకు :
   శ్రీ ఎస్.వీరభద్రరావు గారు

**ఆదివారం, సెప్టెంబరు 3, 2023**

3. రా. 12 గం. నుండి తె. 04 గం. వరకు :
   శ్రీ మారుతి గారు
4. తె. 04 గం. నుండి ఉ. 06 గం. వరకు :
   శ్రీ రామకృష్ణ గారు
5. ఉ. 06 గం. నుండి ఉ. 08 గం. వరకు :
   శ్రీమతి పద్మ గారు
6. ఉ. 08 గం. నుండి ఉ. 10 గం. వరకు :
   శ్రీమతి గాయత్రి గారు
7. ఉ. 10 గం. నుండి మ. 12 గం. వరకు :
   శ్రీమతి శిరీష గారు
8. మ. 12 గం. నుండి మ. 02 గం. వరకు :
   శ్రీ డి.శ్రీనివాస్ గారు, శ్రీ ఆదినారాయణ గారు
9. మ. 02 గం. నుండి మ. 04 గం. వరకు :
   శ్రీమతి వనజ గారు
10. సా. 04 గం. నుండి సా. 06 గం. వరకు :
    శ్రీ శ్యామ్ గారు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776